# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :70 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 07-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## ఏక కాలంలో ఈడీ దాడులు...

జార్కండ్ :జార్కండ్ లో భారీగా నోట్ల కట్టలు బయటపడ్డాయి. రాంచీలోని పలు ప్రాంతాల్లో ఏక కాలంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇవాళ వరుస దాడులు నిర్వహించారు. ఝార?ండ్ రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ మాజీ చీఫ్ ఇంజనీర్ వీరేంద్ర రామ్, అతనికి సంబంధించిన వ్యక్తుల ఇళ్లలో సోదాలు నిర్వహించగా ఏకంగా రూ.25 కోట్ల నగదును గుర్తించారు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి లెక్కా పత్రాలు లేవని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎమ్ఎల్ఏ) కింద ఫిబ్రవరి 2023లో అరెస్ట్ అయిన వీరేంద్ర రామ్‌కు సంబంధించిన ఆరు ప్రదేశాల్లో సోదాలు నిర్వహించినట్టు అధికారులు తెలిపారు. కాగా నగదుకు సంబంధించిన సీసీ ఫుటేజ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒక గదిలోని కరెన్సీ నగదు కట్టలు వీడియోలో కనిపిస్తున్నాయి. సోమవారం ఉదయం రాంచీలోని సెయిల్ సిటీతో సహా తొమ్మిది ప్రాంతాల్లో సోదాలు నిర్వహించామని ఈడీ వెల్లడించారు. మరోవైపు రోడ్ కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఇంజనీర్ వికాస్ కుమార్ ఆచూకీ కోసం మరో ఈడీ

# ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు చుక్కెదురు



న్యూఢిల్లీ, హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఇప్పట్లో బెయిల్ వచ్చే అవకాశాలు అస్సలు కనిపించలేదు. తనకు బెయిల్ ఇచ్చేందుకు సీబీఐ ప్రత్యేక కోర్టు రౌస్ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు తిరస్కరించింది. ఈడీ, సీబీఐ కేసుల్లో దరఖాస్తులు దాఖలు చేసినప్పటికీ కోర్టు కొట్టేసింది. దీంతో కవితకు మరో బిగ్ షాక్ తగిలినట్టయ్యింది. కాగా.. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి అధిష్టానం కవితను స్టార్ క్యాంపెయినర్‌గా నియమించిన సంగతి తెలిసిందే. ఇదే పరిశీలన కోర్టుకు సూచన.. ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సి ఉందని చెప్పడాన్ని రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరించింది. మరోవైపు.. మహిళగా పీఎంఏ సెక్షన్-45 ప్రకారం బెయిల్ అర్హత ఉందన్న పిటిషన్‌లో కవిత పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ఇదివరకే న్యాయస్థానం విచారణ జరిగింది. దీంతో ఇవాళ కవిత బెయిల్‌పై రౌస్ ఎవిన్యూ స్పెషల్ కోర్టు జడ్జి కావేరి బవేజా.. తిరస్కరిస్తూ తీర్పును వెలువరించారు.

షాకుల మీద షాక్‌లు!

కాగా.. లిక్కర్ కేసులో మార్చి 15న కవితను ఈడి అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అలాగే తీహార్ జైల్లో ఉన్న ఆమెను ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. గత నెల 22న రౌస్ అవెన్యూ కోర్టులో వాదనలు జరుగుతూ న్యాయమూర్తి కావేరీ బవేజా ముందుగా మే-02కు తీర్పు రిజర్వు చేశారు. అయితే మే-02న తీర్పు వస్తుందని అంతా భావించారు.. ఈడీ కేసులో బెయిల్ పిటిషన్‌పై తీర్పు మే-06కు రిజర్వ్ అయ్యింది. ఈ నేపథ్యంలో రెండు కేసుల్లో బెయిల్ పిటిషన్లపై తీర్పును మే-06న వెలువరిస్తామని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఒకవేళ కవితకు బెయిల్ లభిస్తే జ్యుడీషయల్ రిమాండ్ నుంచి మినహాయింపు లభిస్తుందని అందరూ భావించారు కానీ.. అదేమీ జరగలేదు. ఇప్పటికే పలుమార్లు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా కోర్టు తిరస్కరిస్తూనే ఉన్నది. ఆ మధ్య తన కుమారుడికి పరీక్షలు ఉన్నాయని బెయిల్ కోసం కోరినట్లు కోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని కోరగా కోర్టు తిరస్కరించింది.

# షెడ్ నుంచి కారు ఇక బయటకు రాదంటే.. బీఆర్ఎస్‌పై భట్టి కామెంట్స్

ఖమ్మం, మే 6: దేశ సంపదను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (పీఎం నరేంద్ర మోదీ)పెట్టుబడిదారులకు పంచి పెడుతున్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క( డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ) దుస్తులు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... నామా నాగేశ్వరరావు (నామా నాగేశ్వర్ రావు) కేసీఆర్ (బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్) ఏ పార్టీ నుంచి కేంద్ర మంత్రిని చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణలో (తెలంగాణ) ఒక్క సీట్ కూడా గెలవని బీఆర్ఎస్ నుంచి నామా ఎలా మంత్రి అవుతారని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అడ్రస్ ఉండదని.. దాని గురించి భయపడేది. కార్ షెడ్ నుంచి ఇక బయటకు రాదని స్పష్టం చేశారు. ఓట్లు అడగడం వరకే కాదని.. కాంగ్రెస్ గతంలో ఎలా సేవ చేసిందో భవిష్యత్‌లో కూడా అలానే సేవ అందించారని హామీ ఇచ్చారు.

సోయి ఉండి మాట్లాడుతున్నారా?

రూ.1400 కోట్లతో కావాల్సిన ప్రాజెక్టులను వేల కోట్లు వెచ్చించి ఒక్క చుక్క నీరు రాకుండా చేసిన చరిత్ర కేసీఆర్ ది అని. కృష్ణా జలాలతో పాటు గోదావరి జలాలు కూడా అందిస్తామన్నారు. “ధనిక రాష్ట్రాన్ని మీ చేతిలో పెడితే ఒక్క నెల కూడా మొదటి నెల జీతం ఇవ్వలేని ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం. మేము అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అందరికీ జీతాలు ఇస్తున్నాం. కాకి అరిచినట్లుగా రైతు బందు ఇవ్వలేదు అని అంటున్నారు. సోయి ఉండి



మాట్లాడుతున్నారా? 65 లక్షల మందికి రైతుబంధు వేశాం.. మిగిలిన వారికి వేస్తున్నాం. అబద్దాల పునాదుల మీద బ్రతికిన కేసీఆర్ లక్ష్యం మాపై బురదజల్లడం. కేసీఆర్ ముందు నీ బాషా మార్చుకో. కేసీఆర్ సిగ్గులేకుండా మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఏమిటా మాటలు? దద్దమ్మలు, సన్నాసులు అంటే చూస్తూ ఊరుకోం. నువ్వు చేసిన దోపిడీ సొమ్ము కక్కించి వాటితో మేము ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తాం. కోడ్ పూర్తి కాగానే ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేస్తాం” అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# నవీన్‌పై మోదీ ఫైర్.. ఒడిశాను దోచేశారని ఆగ్రహం



ఒడిశా : నాడు కాంగ్రెస్ పార్టీ ఒడిశా రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంటే, నేడు బీజేడీ కూడా అదే పని చేస్తోందని ప్రధాని మోదీ మండిపడ్డారు. రాష్ట్రంలోని సహజ వనరులను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. పుష్కలంగా నీళ్లు, సారవంతమైన భూములు, విస్తారమైన తీర ప్రాంతం, ఘనమైన చరిత్ర, సంస్కృతి.. ఇలా ఒడిశాకు దేవుడు అన్నీ ఇచ్చాడు కానీ ఇక్కడి పాలకుల తీరు వల్ల రాష్ట్రం ఇప్పటికీ వెనుకబడే ఉందని విమర్శించారు.

బీజేడీ నేతలు.. అవినీతిపరులు

ఒడిశాలోని గంజాంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ.., బిజు జనతా దల్ (బీజేడీ) నేతల అవినీతి, అక్రమాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. బీజేడీకి చెందిన చోటామోటా లీడర్ కూడా పెద్ద పెద్ద బంగళాలు కట్టుకున్నారని ఆరోపించారు.. రాష్ట్రంలోని చాలా ఆసుపత్రుల్లో డాక్టర్ పోస్టులు ఖాళీగా ఎందుకు ఉన్నాయని, వైద్యుల నియామకం ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. చిన్నారులు మధ్యలోనే చదువుకు దూరమయ్యే పరిస్థితి ఎందుకు నెలకొందని నిలదీశారు.

అభివృద్ధికి నిధులెక్కడ

అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర బడ్జెట్?లో నిధులు కేటాయించకపోవడమేనని విమర్శించారు ప్రధాని. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒడిశాను చిన్నచూపు చూసిందని అంటూ గతంలో మన్మోహన్ సర్కారు పదేళ్లలో ఒడిశాకు కేవలం ?1 కోట్లు మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. అదే పదేళ్ల ఎన్డీఏ హయాంలో కేంద్ర బడ్జెట్ లో ఒడిశాకు ?3.5 లక్షల కోట్లు కేటాయింపులు జరిగాయని వివరించారు. నిరుపేద మహిళలు గర్భం దాల్చిన సమయంలో కేంద్ర సర్కారు రూ.6 వేలు ఆర్థిక సాయం చేసేందుకు ప్రవేశ పెట్టిన స్కీమ్ ను బీజేడీ సర్కారు రద్దు చేసిందని ఆరోపించారు.

ఫ్రెండ్లీ ఫైట్ ..

తమకు, బీజేడీ మధ్య ఒడిశాలో ఫ్రెండ్లీ ఫైట్ మాత్రమే ఉంటుందని ఒడిశా బీజేపీ నేతలు గతంలో చాలాసార్లు చెప్పారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకూ బీజేడీ చీఫ్, సీఎం నవీన్ పట్నాయక్ పై బీజేపీ తీవ్ర ఆరోపణలు చేయలేదు. ఆ పార్టీ నేతలు కూడా సంయమనం పాటించారు. దీనికి విరుద్ధంగా ప్రధాని మోదీ సోమవారం పట్నాయక్ పై తీవ్ర విమర్శలు చేశారు. దీంతో అక్కడ బిజెడిలో కలకలం బయలుదేరింది.. కాగా, సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఒడిశాలోని 147 అసెంబ్లీ స్థానాలు, 21 లోక్ సభ నియోజకవర్గాల్లో మే 13 నుంచి మొత్తం నాలుగు దశల్లో పోలింగ్ జరగనుంది.

నేడు ఏపీలో ప్రధాని పర్యటన

సార్వత్రిక ఎన్నికల సమయంలో దేశాన్ని చుట్టేస్తున్న ప్రధాని మోదీ సోమవారం ఏపీలో పర్యటించనున్నారు. రాజమండ్రి, అనకాపల్లి జిల్లాలో ప్రచారం ఉండనుది. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రికి మోదీ రానున్నారు. సాయంత్రం రాజమండ్రి వేమగిరి సెంటర్‌లో నిర్వహించనున్న ఎన్డీఏ కూటమి బహిరంగ సభలో ప్రసంగిస్తారు.. రాజమండ్రి ఎయిర్ పోర్టులో దిగి నేరుగా సభ వేదికకు వెళ్లనున్నారు. బహిరంగ సభలో ప్రసంగించిన అనంతరం విశాఖ జిల్లా అనకాపల్లి వెళ్తారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెం దగ్గర కూటమి భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేసింది. ప్రధాని మోదీతో పాటు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాల్గొంటారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ బాధితుడిని

అమరావతి,ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీవ్ర దుమారాన్ని రేపుతోంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులకు ముప్పు అంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. మరోవైపు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌లో భూవివాదాలు కూడా వరుసగా బయటపడుతున్నాయి. తాజాగా ఈ యాక్ట్‌పై మాజీ ఐఏఎస్ అధికారి పీవీ రమేష్ సంచలన ట్విట్ చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌లో తాను బాధితుడినే అని పేర్కొన్నారు. తన తల్లిదండ్రుల భూములపై హక్కు లేకుండా చేస్తున్నారంటూ మాజీ ఐఏఎస్ మండిపడ్డారు. 'నేను ప్రత్యక్ష బాధితుడిని. కృష్ణా జిల్లా విన్నకోట గ్రామంలో చనిపోయిన నా తల్లిదండ్రుల పట్టా భూములను మ్యుటేషన్ చేసేందుకు రెవెన్యూ అధికారులు నిరాకరించారు. తహశీల్దార్ నా దరఖాస్తును తిరస్కరించారు. ఆర్డీవో పోస్ట్ ద్వారా పంపిన పత్రాలను తెరవకుండానే తిరిగి ఇచ్చేశారు. నా తల్లిదండ్రుల భూములపై నాకు హక్కు లేకుండా చేస్తున్నారు.

# ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిప్పులవాన

హైదరాబాద్,మే6: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భానుడు నిప్పులు కురిపిస్తోన్న వేళ హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రజలకు కూల్ న్యూస్ అందించింది. రాగల 5 రోజుల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వెల్లడించిన అధికారులు.. ఈ మేరకు ఆయా జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అలాగే, కొన్ని జిల్లాల్లో వడగాలులు కూడా కొనసాగే అవకాశాలున్నాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అటు, ఆదివారం ములుగు జిల్లా భారీ వర్షంతో ప్రజలు ఎండ వేడిమి నుంచి కాస్త ఉపశమనం పొందారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. కొన్నిచోట్ల గాలి వేగానికి ఇళ్ల పైకప్పులు ధ్వంసమయ్యాయి. ఆకస్మిక వర్షాలతో పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అయితే, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. మంగళవారం సిద్దిపేట, రంగారెడ్డి, భువనగిరి, వికారాబాద్, మహబూబ్ నగర్ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, భువనగిరి, హైదరాబాద్ , రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్ నగర్,



నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు. బుధ, గురువారాల్లోనూ పలు చోట్ల భారీ, మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. మరోవైపు, ఏపీలోనూ అధిక ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్న క్రమంలో అమరావతి వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. ద్రోణి ప్రభావంతో ఈ నెల 7న రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి, చిత్తూరు, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవొచ్చని తెలిపారు. మిగిలిన చోట్ల తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వెల్లడించారు. ఆది, సోమవారాల్లో కోస్తాంధ్ర, రాయలసీమల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలతో పాటు గంటకు 40 – 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పారు. అటు, ఇప్పటికే ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల, తిరుపతి సహా కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి.

# మోచేతికి బెల్లం పెట్టీ.. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ గెలిచింది



హైదరాబాద్,కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంతం చూపెట్టి.. మోచేతికి బెల్లం పెట్టీ మోసపూరిత హామీలతో గెలిచామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు. సిరిసిల్ల జిల్లా కార్యాలయంలోని శాంతి నగర్, గాంధీచౌక్, తెలంగాణ చౌక్‌లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించి.. కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. నేత కార్మికుల కోసం రూ.3వేలకోట్లు ఖర్చు చేసి కార్మికులను కాపాడుకున్నామన్నారు. ఐదేళ్లలో రూపాయి మందు పంచలేదని.. మీరు నాకు ఇచ్చిన దయ అన్నారు. రాజకీయంగా జన్మనిచ్చింది సిరిసిల్లనేనన్నారు. సిరిసిల్ల పట్టణం అతి సుందరంగా తీర్చిదిద్దామన్నారు.

తాకులాట పెట్టిందు..

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలో ఒక్కటి అమలు చేసి మోగోళ్లకు తాకులాట పెట్టిందని. ఆరు గ్యారంటీలు అమలు అయ్యాయా? చెప్పాలరన్నారు. అబద్ధాలు చెపితే డిజిటల్ ప్రపంచంలో ఒక్క నిమిషాల్లో దొరికిపోయారు. అన్నమో రామచంద్ర అనే పరిస్థితి వచ్చిందని.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ని పట్టుకొని పట్టుకొని కాంగ్రెస్ నేతలు అనేక మాటలు, బూతులు మాట్లాడుతున్నట్లు తెలిపారు. వందరోజుల్లో రైతు రుణమాఫీ, పింఛన్లు వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. ఓట్లు చేసుకునేటప్పుడు ఒక లెక్క.. ఓట్లు వేయించుకున్నాక ఒక లెక్క ఉంది కాంగ్రెస్ పార్టీ తీరు అంటూ. కేసీఆర్ మళ్లీ కావాలంటే మే 13 13న కారు గుర్తుకు వేసి గెలిపించాలని నిర్ణయించారు. అప్పుడే తెలంగాణలో శాసించే అధికారం వస్తుంది.

రాముడు అందరివాడు..

రాముడు అందరివాడని.. మతం పేరుతో ఓట్ల రాజకీయం చేస్తున్నారు. వేములవాడ రాజన్న, కొండగట్టు దేవాలయాలు బీజేపీకి పుట్టకముందు నుండే ఉన్నాయి. సిరిసిల్లలో అనేక అభివృద్ధి పనులు చేసినా, బీజేపీ ఒక్క పనికి చేసిందా..? ఒక్క శిలాఫలకం వేయని వారికి ఎందుకు ఓటు వేయాలన్నారు. మోదీ ముడిచమురు ధరలు తగ్గిన పెట్రోల్, డీజిల్ రేట్లపై పన్నులు వేసి వసూలు నిల్వ. మనకు ప్రధానమంత్రి కాదని.. పిరమైన ప్రధానమంత్రి అంటూ. అప్ కీ బార్ 420 అంటున్నారని.. అక్కరకు రాణి సుట్టాలకు ఎందుకు ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు.

# రాహుల్ రథసారధిగా ప్రియాంకా గాంధీ..!

న్యూఢిల్లీ,కాంగ్రెస్ జాతీయప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ రాయ్‌బరేలీలో రాహుల్ గాంధీ, అమేథీలో కేఎల్ శర్మకు రాజకీయ రథసారధిగా మారనున్నారు. ఎన్నిలకు దూరంగా ఉన్న ఆమె.. రెండు స్థానాల్లో రాహుల్, శర్మ గెలుపు బాధ్యత తన భుజాన వేసుకున్నారు. ఈ సోమవారం పార్టీ నేతలతో నిర్వహించి.. ప్రచారంపై దిశా నిర్దేశం చేయనున్నారు. అలాగే, పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాయ్‌బరేలీలో, అమేథిలో కేఎల్ శర్మ నామినేషన్ల చివరి రోజున అధికారులకు నామపత్రాలు. రాహుల్ నామినేషన్ కార్యక్రమంలో సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ ఉన్నారు. ప్రస్తుతం రెండు లోక్‌సభ సీట్ల బాధ్యతలను ఆమెకు పార్టీ అప్పగించింది.

40 మంది బృందంతో రాయ్‌బరేలీకి..

అయితే, ఇప్పటి వరకు అధికార కార్యక్రమాల షెడ్యూల్‌ను విడుదల చేయలేదు కానీ.. ప్రియాంకా గాంధీ 40 మంది సభ్యుల బృందంతో రాయ్‌బరేలీకి చేరుకున్నారు. ఎన్నికల ప్రచారానికి ఆమె బృందం వ్యూహాలను సిద్ధం చేస్తోంది. సమాచారం ప్రకారం.. ప్రియాంక సామాజిక న్యాయం స్పష్టంగా లేవనెత్తే అవకాశం ఉన్నది. రాష్ట్రవ్యాప్తంగా వివరాలు సేకరించినట్లు తెలుస్తున్నది. కాగా, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలు, గాంధీ కుటుంబంతో దశాబ్దాలుగా సంబంధాలున్న వ్యక్తుల ఇండ్లను ప్రియాంక సందర్శించడం జరిగింది. రాయ్‌బరేలీలోని అతిథి గృహంలో ఆయన బస చేసేందుకు ఏర్పాట్లు చేశారు. బూత్‌ల వారీగా వ్యూహరచన, సోషల్ మీడియాపై కూడా దృష్టి సారించనున్నారు. రాయ్‌బరేలీ, అమేథీ బూత్‌ల వారిగా ప్రియాంక గాంధీ పర్యవేక్షిస్తారని విశ్వసనీయ వర్గాల సమాచారం. రెండు లోక్‌సభ నియోజకవర్గాల కమిటీల జాబితాను పార్టీ ఆదివారం ప్రియాంక బృందానికి అందజేసింది. రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుంచి అన్ని కమిటీలకు కూడా అప్రమత్తంగా ఉండాలని సందేశం వెళ్లింది.



సోషల్ మీడియా ప్రచారాన్ని కూడా ఆమె నిర్వహించనున్నారు.

వ్యూహాలను సిద్ధం చేయనున్న టీం

ఈ బృందంలో ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌ని పర్యవేక్షిస్తూ.. కార్యకలాపాలకు వ్యూహాలను సిద్ధం చేయడానికి నిపుణలు బృందంలో ఉన్నారు. ప్రియాంక గాంధీ సూచనల మేరకు ఈ వ్యూహాన్ని సిద్ధం చేయనున్నారు. ఎన్నికల సందర్భంగా ప్రియాంక గాంధీ వేళల్లో వివిధ సంస్థలకు చెందిన వ్యక్తులతో సంభాషించనున్నారు. రాయ్‌బరేలీతో పాటు అమేథీలోని వివిధ సామాజిక సంస్థల జాబితాను కూడా సేకరించారు. బార్ అసోసియేషన్లు, మహిళా సంఘాలతోనూ ప్రసంగించనున్నారు. రాయ్‌బరేలీతో పాటు ప్రియాంక వివిధ రాష్ట్రాల్లోనూ ప్రచారం చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ తదితర నేతలతో టచ్‌లో ఉంటూ ప్రచారం నిర్వహించారు.

## సంపాదకీయం

మంగళవారం 07-05-2024

# ప్రశ్నించే గొంతుక కావాలి!

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఉంటుంది..ఓటుకు విలువా ఉంటుంది. అందుకే భారత ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విలువ మరేదేనికి లేదు. ఓటుకు విలువ ఉందికాబట్టే రాజకీయ పార్టీలు, నేతలు మనచుట్టూ తిరుగుతున్నారు. దీనినిబట్టి మన ఓటు చాలా విలువైనదని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. మనం వేసే ఓటు దేశాన్ని కాపాడగలదు..దేశాన్ని బలోపేతం చేయగలదు. మన రాతను మార్చగలదు...కాబట్టి ఓటు వేసేందుకు ప్రతి ఒక్కరూ సిద్దంగా ఉండాలి. నాకెందుకు లే అన్న నిర్లిప్తత నుంచి మనమంతా బయట పడాలి. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయకుండా నిర్లిప్తత పాటించడం, పోలింగ్ కేంద్రాలకు వెళ్లక పోవడం అన్నది నేరంగానే చూడాలి. బాధ్యతారహిత చర్యగా చూడాలి. మనం వేసే ప్రతి ఓటు దేశహితం కోరేదని గుర్తించాలి. అందుకే ఓటును ఆచితూచి, ఆలోచించి అర్హులైన వారికే వేయాలి. మనకెవ్వరూ నచ్చలేదని నిర్లక్ష్యంగా ఉండరాదు. మనకు ఉన్న ఎన్నికల వ్యవస్థ బహుశా ప్రపంచంలో ఏ దేశంలోనూ లేదు. ప్రజాస్వామ్య దేశాల చరిత్రలో ఎన్నికలు ప్రాముఖ్యత గల ఘట్టం. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. అది స్వేచ్ఛ, సమానత్వం, న్యాయాలను సాధించే ఏకైక ప్రభుత్వ రూపం కాబట్టి చాలా విలువైనది. ఇవన్నీ మంచి సమాజానికి చాలా ముఖ్యం. ప్రజలను, ఒక వ్యక్తి నిరంకుశత్వం కంటే కూడా రాజ్యాంగమే పాలిస్తుంది. పౌరులుగా, మానవులుగా మన హోదాను ప్రాథమిక హక్కులు రక్షిస్తాయి. అదే సందర్భంలో రాజకీయా నేతలకు అధికారాన్ని కూడా కట్టబెడతాయి. ఓ మంచి వ్యక్తి చేతిలో ప్రజాస్వామ్యం ఉంటే అది మరింత బలపడుతుంది. లేదంటే ప్రమాదంలో పడుతుంది. ఈ నేపథ్యం అధికారం కోసం ఎన్నికల్లో అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలతో పాటు, కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటి వరకు గతంలో పాలించిన పాలకులు మంచిచెడులను విశ్లేషించి మనమంతా ఓటేయాలి. తప్పకుండా ఓటేయాలి. మన పక్కన ఉండేవారిని ఓటేసేలా చేయాలి. 2024 ఎన్నికల షెడ్యూల్ లో ఇప్పటికే రెండు దఫాల ఎన్నికలు ముగిసాయి. కొందరు ఓటు వినియోగించుకోగా, కొందరు ఇంకా వినియోగించుకోవాల్సి ఉంది. ప్రజాస్వామిక మూల స్తంభాలు బలపడాలంటే..మన సమాజంలో మనం బలంగా ఉండాలంటే ఓటు హక్కును వినియోగించుకోవాలని గుర్తించాలి. ప్రజలు ఎవరు ఆదరించారు... ఎవరు నిర్లక్ష్యం చేశారు..ఎవరు చిత్తశుద్దిగా పనిచేశారన్నదే ప్రాతిపదికగా మనం ఓటును వినియోగించుకోవాలి. ఇప్పుడు మనకు కేవలం ఓటు హక్కు మాత్రమే ఉంది. రాజకీయ ప్రసంగాలతో మోసపోకుండా, ఆచరణల్లో నిజాయితీని ప్రదర్శించిన పార్టీలనే ఎన్నుకునేందుకు మనం ఓటును ఉపయోగించుకుంటే అది ఒకశక్తిగా పనిచేస్తుంది. అందుకే పేదలపేరు చెప్పి అధికారం అనుభవించే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఖజానాను గుల్లచేసేవారిపట్లా అప్రమత్తంగా ఉండాలి. ఇబ్బడిముబ్బడిగా ప్పులు వేస్తూ పోయే పాలకుల పట్లా మనం అప్రమమత్తగా ఉండాలి. మనం వేసే ఓటు మనకూ బాణంలా గుచ్చుకుఓకుండా చూసుకోవాలి. పేదలు పేదలుగానే ఉన్నారు. పేదరికం, పేదల పేర్లు చెప్పి ఇంకెంతకాలం మనం జీవితాలు గడపాలి. పాలకుల నిర్ణయాలకు మనమెందుకు బలికావాలి. వారి విలాసాలకు మనమెందుకు కారణం కావాలి. మనోటుతో మన కంట్లో పొడిచే నాయకులు మనకెందుకో ఆలోచించాలి. చాలామంది భారతీయులు ఇంకా పేదరికం నుండి బయటపడనే లేదు. పాలకులు విధానాల కారణంగానే వీరంతా పేదరికం అనుభవిస్తున్నారు. ఎనభై మూడు కోట్ల మంది భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ చేశామని ప్రధానమంత్రి చెబుతున్నారు. నిజానికి వీరంతా ఇంకా ఎ ందుకు పేదరికంలో మగ్గుతున్నారో ఎందుకు గుర్తించడం లేదు. తినడానికి తిండిని సంపాదించుకోలేని స్థితిలో ఇంకా వారు ఎందుకు ఉన్నారని ఆరా ఎందుకు తీయడం లేదు. ఇంకా దేశంలో పేదరికానికి, అనారోగ్యానికి కారణాలు ఆహారమే. అన్నపూర్ణలాంటి మనదేశంలో ఆర్థిక క్రమశిక్షణ లోపించింది. పాలకులకు దూరదృష్టి కొరవడింది. పేదలపేరు చెప్పి ఇంకెంతో కాలం మనం రాజకీయాలు నెరపడం మానుకోవాలి. కార్పోరేట్లకు ఊడిగం చేసే విధానాలు పోవాలి. ప్రతి ఒక్కరూ గౌరవంగా బతికేలా, సొంతకాళ్లపై నిలబడేలా, సొంతంగా ఓ ఇల్లు కట్టుకునేలా విధానాలు ఎందుకు రావడం లేదు. ఇవన్నీ మనం వేసుకోవాల్సిన ప్రశ్నలు. పన్నుల హేతుబద్దీకరణ ఉండాలి. పేదలకు పెద్దలకు ఒకే తరహా పన్నులు సరికాదు. జీవించే హక్కు, బతికే హక్కు రాజకీయ నాయకుల భిక్ష కాదని గుర్తించాలి. పన్నులను తమ స్వంత విజయాలను ప్రచారం చేసుకోవడం కోసం కాక ప్రజా సంక్షేమం కోసం వినియోగించాలి. పన్నుల వాటా పేదలకు చెందాలి. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ఉన్న సామాజిక ప్రజాస్వామ్యం కోసం మనమంతా నిలబడాలి.మనమంతా ఈ దేశంలో నివసిస్తున్నాం, దేశ రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నాం, జాతీయ జెండాకు వందనం చేస్తున్నాం. అవే చట్టాలకు లోబడి ఉంటున్నాం. కాబట్టి హక్కులు ఉండాల్సిందే. అడగాల్సిన అవకాశం ఉండాల్సిందే. నేతలను నిలదీసే ధైర్యం కూడా ఉండాల్సిందే. అందుకే మనమంతా నిఖార్సయిన వారినే ఎన్నుకోవాలి. ఐదేళ్ల పాటు అధికారమనే ముసుగులో ఉండేవారిని దూరం పెట్టాలి. అందుకు మనమంతా ఓటేయాలి. అది మన కర్తవ్యం కావాలి. ప్రశ్నించే గొంతుకగా మనమే నిలబడాలి.

# అప్రమత్తతతోనే ఆపదల నివారణ



మానవుడు నాగరికత నేర్చుకునేలా కనిపించే వాటిల్లో నిప్పు ఒకటి. మనిషి జీవిత ప్రయాణంలో అనేక విధాలుగా ఉపయోగపడుతున్న ఈ నిప్పు ఏమరుపాటుగా ఉంటే ప్రాణాలను సైతం తీస్తుంది. ఏటా లక్షలాది మంది ప్రాణాలను బలి తీసుకుంటోంది. ముఖ్యంగా పరిశ్రమల్లో జరుగుతున్న అగ్నిప్రమాదాలు అత్యంత ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయి. పరిశ్రమలు మాత్రమే కాదు గృహ, వ్యాపార సముదాయాల్లో తరచుగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు అవసరమని చాటి చెబుతున్నాయి. ప్రజల కోసం అగ్నిమాపక సిబ్బంది చేసిన త్యాగాలను గుర్తించి, వారిని గౌరవించడం కోసం ప్రతి ఏడాది మే 4న 'అంతర్జాతీయ అగ్నిమాపక దినోత్సవం' జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించారు.సాధారణంగా వేసవిలోనే అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. వాటిని నివారించడం మన చేతుల్లోనే ఉంది. విద్యుత్తు వినియోగంతో పాటు దీపాలు వెలిగించడంలోనూ జాగ్రత్తగా ఉండాలి. అలాగే వంట చేసే సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చూపకూడదు. ఒక్కోసారి ఒకరింట్లో జరిగిన ప్రమాదంతో చుట్టుపక్కల ఇళ్లు అగ్నికి ఆహుతవుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో అయితే గడ్డివాములు, పూరిళ్లు ఉన్నప్పుడు ఈ కాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. సిగరెట్టో, చుట్టో, బీడీనో తాగి, ఆ పీకలు నిర్లక్ష్యంగా విసిరేస్తుంటారు. ఇలాంటివి కూడా భారీ అగ్నిప్రమాదాలకు దారితీస్తాయి. ఇది ప్రపంచం, దేశం, రాష్ట్రం, జిల్లా, గ్రామం.. చివరకు మన నివాస ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు జరగడం చూస్తాం. అందుకే అప్రమత్తంగా ఉంటేనే అగ్నిప్రమాదాల్ని అరికట్టవచ్చు.ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాథమిక దశలోనే అగ్నిప్రమాదాలను నివారించవచ్చు. ఎండల ప్రభావం కారణంగా ఇళ్లు, గడ్డివాములు, అడవులు, దుకాణ సముదాయాలు, మిల్లుల్లో అగ్నిప్రమాదాలు జరుగుతుంటాయి. దీనితో ఆస్తినష్టమే కాక ప్రాణనష్టం జరిగే ప్రమాదముంది. ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి ప్రమాదాలు జరుగుతుండగా సర్వస్వం కోల్పోయిన కుటుంబాలు వీధిన పడతాయి. అయితే ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవడమే కాకఅగ్నిమాపక శాఖకు సమాచారం ఇస్తే ప్రమాద తీవ్ర అవకాశం ఉంటుంది. వారోత్సవాల్లో భాగంగా భారీ అగ్నిప్రమాదాల తీవ్రతను తగ్గించి ఆస్తులు, ప్రాణాలను కాపాడేందుకు మాక్ డ్రిల్‌లో అగ్నిమాపక శాఖ అప్రమత్తం చేస్తుంది.ఇదే సమయాన అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేస్తారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు అధైర్యపడకుండా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి. అందుకోసం పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కృషి చేస్తున్నాయి.వీటి పరిధిలో ఆయా విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖలకు చెందిన సిబ్బంది ఎనలేని కృషి చేస్తున్నారు. తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అసాధారణమైన ధైర్యసాహసాలను ప్రదర్శిస్తున్నారు. ఎంత ప్రమాదకరమైన స్థితిలో అయినా ఆపదలో ఉన్న వారిని రక్షించే ప్రయత్నం చేస్తారు. ప్రపంచ వ్యాప్తంగా అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సాహసాలకు, త్యాగాలకు నివాళులర్పించేందుకు 1944లో జాతీయ స్థాయిలోనూ, 1999లో ఆస్ట్రేలియాలోని విక్టోరియల్ లిన్‌టన్ వద్ద జరిగిన అగ్నిప్రమాదంలో ఐదుగురు సిబ్బంది మరణించారు. వారిని స్మరించుకుంటూ ప్రతి ఏటా మే 4వ తేదీన అంతర్జాతీయంగా అగ్నిమాపక దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. అగ్నిప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరిస్తూ ఏటా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కార్యక్రమాలు చేస్తున్నారు. మన చుట్టూ ఉండే పరిసరాలు, నిరంతరం మానవ తప్పిదాలతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతుంటాయి.అలాగే నీరు, వాయువు కాలుష్యంతోనూ, పరిశ్రమల్లో సరైన జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల, వివిధ కారణాలతో అగ్నిప్రమాదాలు సంభవిస్తాయి. ఏ కారణాలతో జరిగినా అగ్నిప్రమాదాలు జరిగిన సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. ముఖ్యంగా అపార్ట్‌మెంట్లు, వ్యాపార కూడళ్ళు, ఫ్యాక్టరీల్లో అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరిగే సందర్భాల్లో ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయాల్లో అగ్నిమాపక శాఖకు వెంటనే తెలియజేయడం ద్వారా చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా కాపాడుకోవచ్చు.అయితే ప్రతి ఒక్కరూ ప్రమాదాలకు సంబంధించిన కనీస పరిజ్ఞానం అవసరం. ముఖ్యంగా వేసవి కాలంలో ప్రమాదాలకు అవకాశం ఎక్కువగా ఉండటం కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి. ప్రజలు ఇళ్లల్లో ఉపయోగించే గ్యాస్ సిలిండర్ల నుంచి విద్యుత్ వినియోగం వరకు ప్రతీ విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలి. లేనిపక్షంలో అగ్నిప్రమాదం జరిగితే వడగాలులకు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించి భారీ నష్టం జరిగే అవకాశం ఉంది. ఊరేగింపులు, వివిధ కార్యక్రమాల సందర్భంగా కాల్చే టపాసులు గడ్డివాములు, ఇళ్లపై పడి అగ్నిప్రమాదాల వల్ల ప్రాణహాని జరుగుతుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండటం వలన అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు.

# ఓ మంచి నినాదమే ..ఆయుధం

విజయవాడ, రాజకీయాల్లో బలమైన స్లోగన్స్..బాగా దూసుకుపోతాయి. ఒక్కోసారి అవే విజయానికి హేతువుగా మారుతాయి. గతంలో జాబు కావాలంటే..బాబు రావాలన్న నినాదం పాపులర్ అయ్యింది. తరవాత రావాలి జగన్..కావాలి జగన్ అన్న నినాదం కూడా పాపులర్ అయ్యింది. ఇందిరాగాంధీ సమయంలో గరీబీ హఠావో నినాదం బాగా పనిచేసింది. ఒక్క స్లోగన్ బలంగా ప్రజల్లోకి వెళ్తే అది రాజకీయ పార్టీకి టర్నింగ్ పాయింట్ అవుతుంది. తెలంగాణలో కెసిఆర్ ఇలాగే లబంది పొందారు. మొన్నటి ఎన్నికల్లో రేవంత్ కూడా ఇలాంటి ప్రయత్నంతో విజయం సాధించారు. ఆయన కోసం పాడిన పాట ఇప్పటికీ పాపులర్‌గా పార్లమెంట్ ఎన్నికల్లోనే మార్మోగుతోంది. ఆ స్లోగన్ అందర్నీ కనెక్ట్ అయ్యేలా ఉండాలి. ఈ విషయంలో ఈ సారి తెలుగుదేశం పార్టీ గ్రౌండ్ లెవల్‌లో ' బాబును మళ్లీ రప్పిద్దాం ' అనే స్లోగన్ ను హైలెట్ చేసింది. సోషల్ మీడియాలో.. మీడియాలో చేసే ప్రచారానికి ఈ స్లోగన్ ను పెద్దగా హైలెట్ చేయలేదు. కానీ క్షేత్ర స్థాయిలో ప్రజల మధ్య, కేడర్ తో చర్చకు పెట్టింది. చంద్రబాబును మళ్లీ ఈ రాష్ట్రానికి సీఎంను చేయాలి.. ఎందుకు చేయాలి అన్న అంశాలపై చర్చకు పెట్టారు. మెల్లగా ప్రారంభమైన ఈ అంశం.. అన్ని గ్రామాలు, పట్టణాలు, రచ్చబండలు, టీ దుకాణాల వల్ల ప్రతి ఒక్కరూ చర్చించుకునేలా చేయగలిగారు. ఇదే అంశం ఇప్పుడు గేమ్ ఛేంజర్ గా మారిందని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్మోహన్ రెడ్డి పూర్తిగా సంక్షేమంపైనే దృష్టి కేంద్రీకరించారు. సంక్షేమం అంటే లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడం. ఈ పథకాలు ప్రాధాన్యత ఇవ్వడం అర్హతల పేరుతో చాలా మందికి పథకాలు అందకపోవడం మైనస్ అయింది. అదే సమయంలో చిన్న చిన్న అభివృద్ధి పనులు చేయకపోవడంపై ప్రజల్లో విస్తృత చర్చ జరిగింది. ఈ అంశాన్ని హైలెట్ చేసుకున్న టీడీపీ నేతలు .. చంద్రబాబు ట్రాక్ రికార్డును బట్టి అదే విషయాల్లో ప్రజల అసంతృప్తిని.. పాజిటివ్ గా టీడీపీ వైపు మళ్లించుకునేందుకు ప్రయత్నించారు. చంద్రబాబు హయాంలో సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చారు. అవి ఇప్పుడు బాబును మళ్లీ రప్పిద్దాం అనే నినాదానికి బలం ఇస్తున్నాయని భావిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఉన్న ఐదేళ్లలో ఏపీలో పెద్ద ఎత్తన రోడ్ల నిర్మాణాలు జరిగాయి. ఊరూరా సిమెంట్ రోడ్లు వేశారు. అలా రోడ్లు వేసినందునకే.. టీడీపీ నేతలు కమిషన్లు తీసుకున్నారని వైసీపీ నేతలు చేసిన ప్రచారాన్ని ప్రజలు నమ్మారని అందుకే ఓడించారని ఓ సందర్భంలో టీడీపీ కీలక నేత చింతమనేని ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో నిజం ఉందో లేదో కానీ.. రోడ్లు, ఇతర ప్రాజెక్టుల పనులు మాత్రం శరవేగంగా సాగాయి. అమరావతి నిర్మాణం రేయింబవళ్లు జరిగేది. ఇలా మౌలిక సదుపాయలు, ప్రాజెక్టుల, టిడ్కో ఇళ్లు వంటి నిర్మాణాలతో ఎప్పుడూ ఏదో ఓ పని జరుగుతూ ఏపీలో హడావుడి ఉండేది. కానీ ఐదేళ్లలో వీటికి కేటాయించిన నిధులన్నీ సంక్షేమానికి మళ్లించడంతో ప్రజలకు ఆ లోటు కనిపించింది. మళ్లీ చంద్రబాబు సీఎం అయితేనే రోడ్లు.. ఇతర పనులు ముందుకు సాగుతాయని ప్రజల్లో చర్చ పెట్టారు. మెల్లగా ఇది అందిర మధ్య హాట్ టాపిక్ అయింది. బాబును మళ్లీ రప్పిద్దామంటూ చర్చలు జోరుగా సాగడానికి కారణం అయింది.తెలుగుదేశం హయాంలో అనేక పరిశ్రమలు వచ్చాయి. సాఫ్ట్ వేర్ రంగంలో విజయవాడలో హెచ్‌సీఎల్ అనంతపురంలో కియా ..విశాఖలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ వంటివి వచ్చాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలా వరకూ వెనక్కి పోయాయి. ఉత్పత్తి ప్రారంభించిన కంపెనీలు మాత్రం కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వం కొనసాగించిన ఒరవడి కొనసాగించడంలో విఫలం కావడం సీఎం జగన్ పెట్టుబడుల ఆకర్షణకు పెద్దగా ప్రయత్నించక పోవడం ఇబ్బందికరంగా మారింది. పెద్దగా ఉపాధి లభించని సంప్రదాయేతర ఇంధన విద్యుత్ సంస్థలకు వేల ఎకరాలు కేటాయించడం మినహా పెద్దగా ఉపాది అవకాశాలు రాలేదన్న అభిప్రాయం ఉంది. తమ పిల్లలకు ఉద్యోగావకాశాలు. ఏపీలోనే రావాలంటే.. బాబును మళ్లీ రప్పిద్దామంటూ.. జరుగుతున్న చర్చలు టీడీపీ వ్యూహాన్ని బలపరిచాయని అనుకోవచ్చు.

# బేటీ బచావో ఇదేనా? ప్రచారానికే పరిమితమైన బీజేపీ నినాదం



న్యూఢిల్లీ,'బేటీ బచావో.. బేటీ పఢావో'.. వైద్యని మోదీ సర్కారు ఇచ్చిన నినాదమిది. అయితే స్వయంగా బీజేపీనే ఈ నినాదానికి నిలువునా తూట్లు పొడుస్తున్నది. ఆందోళనదాడి నిందితులకు ఆ పార్టీ అండగా నిలుస్తోంది. ఇటీవలి పరిణామాలు దీన్ని రుజువు చేస్తున్నాయి. జేడీఎస్ నేత ప్రజ్వల్ రేవణ్ణ సెక్స్ స్కాండల్ గురించి కమలం పార్టీకి ముందే తెలుసు, లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీతో పొత్తు పెట్టుకుంది. రెజ్లర్లపై వారి వేధింపులకు సంబంధించిన ఆరోపణలు బ్రిజ్‌భూషణ్ కుమారుడికి లోక్‌సభ టికెట్ ఇచ్చింది.

ప్రజ్వల్ వ్యవహారం ముందే తెలుసా..

వారి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రజ్వల్.. జేడీఎస్ పార్టీకి చెందిన వ్యక్తి అయినప్పటికీ, ఆయన బీజేపీలో భాగంగా హసన్ ఎంపీగా పోటీ చేశారు. ప్రజ్వల్ సెక్స్ స్కాండల్ వ్యవహారం బీజేపీకి ముందే తెలుసునని, ఆ పార్టీకి చెందిన నేత ఒకరు గత ఏడాది డిసెంబర్‌లోనే హెచ్చరించడానికి అధిష్ఠానం పట్టించుకోలేదనే ప్రచారం జరుగుతోంది. మరోవైపు లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ గత నెల 14న మైసూర్‌లో జరిగిన ర్యాలీలో ప్రజ్వల్ రేవణ్ణతో వేదిక పంచుకొన్నారు.

బ్రిజ్‌భూషణ్ సింగ్‌పై చర్యలేవి?

డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడిగా ఉన్న బ్రిజ్‌భూషణ్ సింగ్‌పై మహిళా రెజ్లర్లు చేసిన బీజేపీ వేధింపుల ఆరోపణలు దేశవ్యాప్తంగా పెద్ద సంచలనమే రేపాయి. కార్యక్రమంలో ప్రముఖ రెజ్లర్లు ఢిల్లీలో ఆందోళన కార్యక్రమాలు కూడా చేసారు. అయినా బ్రిజ్‌భూషణ్‌పై బీజేపీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్ లోక్‌సభ సీటుతాన్ని ఇన్ని రోజులుగా నాన్చిన బీజేపీ.. ఇప్పుడు ఆ అభ్యర్థి బ్రిజ్‌భూషణ్ కుమారుడు కరణ్ భూషణ్ సింగ్‌కు కేటాయిస్తూ గురువారం ప్రకటించారు.

రేపిస్టును కలిసిన బీజేపీ ఎంపీ

యూపీలోని ఉన్నావోలో 17 ఏళ్ల బాలికపై సామూహిక దాడి కేసులో బీజేపీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగార్ 2018లో అరెస్టు అయ్యాడు. 2019లో ట్రయల్ కోర్టు అతనికి జీవిత ఖైదు విధించింది. అయితే అంతకుముందు ఆరోపణలు ఎదుర్కొంటున్న సమయంలో ఎమ్మెల్యే సెంగార్‌పై బీజేపీ చర్యలు తీసుకోకపోవడంపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. మరోవైపు 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత జైల్లో ఉన్న సెంగార్‌ను బీజేపీ ఎంపీ సాక్షి మహారాజ్ కలిశారు.

నిందితుడికి మద్దతుగా ఆందోళనలు

జమ్ముకశ్మీర్‌లోని కథవాలో 8 ఏండ్ల బాలికపై జరిగిన దాడి హత్య కేసులో నిందితుడైన పోలీసు అధికారి దీపక్ ఖజూరియాను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 2018లో బీజేపీ నేతలు ఆందోళన చేపట్టారు. అప్పటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ శర్మ కూడా ఈ ర్యాలీలో ఉన్నారు.

అనుమానాస్పదంగా హత్రాస్ ఘటన

యూపీలోని హత్రాస్‌లో 19 ఏండ్ల దళిత యువతి అగ్రవర్ణానికి చెందిన వ్యక్తుల చేతుల్లో సామూహిక దాడి, హత్యకు గురైంది. అయితే ఈ ఘటనలో బాధిత యువతి మృతదేహాన్ని రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా, బాధిత కుటుంబసభ్యులు లేకుండా రాత్రికి రాత్రే దహనం చేసింది.

బీజేపీ నేత రిసార్టులో యువతి హత్య

2022, సెప్టెంబర్‌లో ఉత్తరాఖండ్‌లో అంకిత్ బండారి అనే 19 ఏండ్ల యువతిని బీజేపీ నేత వినయి ఆర్య కుమారుడు పుల్కిత్ ఆర్య ఓ రిసార్టులో హత్య చేసినట్టు వచ్చిన ఆరోపణలు సంచలనంగా మారాయి. అయితే ఈ కేసులో పోలీసుల దర్యాప్తు తీరుపై మహిళా హక్కుల సంఘాల ప్రశ్నలు లేవనెత్తాయి.

ఏడీఆర్ నివేదిక ప్రకారం..మహిళపై నేరాల కేసుల్లో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు- 44

ఎన్సీఆర్ ప్రకారం..దేశంలో మహిళలపై నేరాలు

2014- 3,37,922,2022- 4,45,256,పెరుగుదల- 31 శాతం

బిల్కిస్ బానో రేపిస్టుల విడుదల

2022లో గుజరాత్ ప్రభుత్వం బిల్కిస్ బానో రేపిస్టులను విడుదల చేసింది. ఈ కేసులో దోషులుగా ని ర్ధారణ అయిన 11 మందిని కేంద్ర హెూంశాఖ తీసుకొనే రెమిషన్‌పై విడుదల చేసినట్టు రాష్ట్ర సర్కార్ 2022, అక్టోబర్‌లో సుప్రీంకోర్టుకు అనుమతి. అయితే గుజరాత్ ప్రభుత్వ ఉత్వర్వులను సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరిలో కొట్టివేసింది.

మణిపూర్ ఘటనలపై నిర్లక్ష్యం

మణిపూర్‌లో మహిళల నగ్న ఊరేగింపు, ఉత్సర్గ ఘటన జరిగి ఏడాది అయింది. ఈ ఘటనలో బాధితులు తమను కాపాడాలని పోలీసుల వద్దకు వెళ్తే.. వాళ్లే మహిళలను మూకకు అప్పగించారని సీబీఐ చార్జిషీట్‌లో చేర్చారు. అయితే గత ఏడాది మే 3న మణిపూర్‌లో హింసకాండ ప్రారంభం కాగా.. దేశ ప్రధానిగా ఉన్న మోదీ 78 రోజుల తర్వాత గానీ నోరు విప్పలేదు. ఇప్పటికీ ఆయన రాష్ట్రంలో లేదు.

## బిసి ఓట్లే లక్ష్యంగా కాంగ్రెస్ ఎత్తులు

హైదరాబాద్,కాంగ్రెస్ ఎన్నికల దూకుడులో పావులు కదుపుతోంది. పాతకాపులను తిరిగి పార్టీలోకి రప్పించే క్రమంలో ప్రస్తుతం బిఆర్ఎస్,బిజెపిల్లో ఉన్న నేతలను తిరిగి కాంగ్రెస్‌లోకి రప్పించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగాయి. ఇప్పుడు కులగణన డిమాండ్‌తో మరింత పట్టు సాధిస్తోంది. రిజర్వేషన్ల రద్దు, కులగణన కాంగ్రెస్‌కు కలసివచ్చే అంశాలుగా మారాయి. తెలంగాణ సెంటిమెంట్‌తో కాంగ్రెస్ ఆకట్టుకుంటోంది. గుజరాత్ పెత్తనం ఏంటనే చర్చను సిఎం రేవంత్ లేవనెత్తడంతో ఇప్పుడు బిజెపిక కొంత మైనస్‌గానే మారిందని చెప్పాలి. లోకల్ బిజెపి లీడర్లు చెప్పిన విషయాలతో బిజెపి నేతలు అమిత్ షా, మోడీలు మాట్లాడి అభాసు పలవుతున్నారు. ఎందుకంటే నాలుగు నెలలకే అప్పుడే విమర్శలు చేయడం ప్రజల్లో కూడా వ్యతిరేకత కనిపిస్తోంది. మరోవైపు అసెంబ్లీలో విజయం సాధించినట్లుగానే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రధానంగా బిసిల ఓట్లను దృష్టిలో పెట్టుకుని వివిధ ప్రాంతాల నేతలను కాంగ్రెస్‌లోకి రప్పించే యత్నాలు జరుగుతున్నాయి. బిసిలను మచ్చిక చేసుకునే యత్నాల్లో భాగంగా ప్రయత్నాలు జాగ్రత్తగా చేస్తున్నట్లుగా గుర్తించాలి. ఈ క్రమంలో ఒక్కొక్కరుగా తిరిగి పార్టీలో చేరుతున్నారు. తెలంగాణలో కూడా మళ్లీ అందరినీ రప్పించి పార్టీని ఎన్నికల యుద్దానికి సిద్దం చేస్తుతున్నారు. మొత్తంగా ఇప్పుడు తాజా పరిణామాలు,, సవాళ్లను పరిశీలిస్తే కాంగ్రెస్ గూటికి ఎందుకు చేరబోతున్నారన్నది స్పష్టంగా తెలుస్తోంది. బిఆర్ఎస్, బిజెపిలతో భ్రమలు తొలగిపోయిన చాలామంది నేతలు ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. కాంగ్రెస్‌లో చేరికకు ఇప్పటికే రంగం సిద్ధం చేసుకున్న అనేకులు తమ అనుచరలుతో కలసి వస్తున్నారు. బిఆర్ఎస్ లేదా బిజెపి పార్టీలో తనకు విలువ లేకుండా పోయిందని గుర్తించిన వారంతా మెల్లగా బయటకువచ్చేందుకు నిర్ణయించుకుంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో ఐదేళ్ల పాటు ఉంటే ఏదో ఓ నామినేటెడ్ పదవయినా దొరుకుతుందన్న ధీమాలో ఉన్నారు. ఈ క్రమంలో పార్టీతో అమీతుమీకి సిద్ధమయ్యారు. బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన వెంటనే కాంగ్రెస్‌లో చేరేందుకు అనేకులు ఇప్పటికే రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. ఈ క్రమంలో అనేకమంది నేతలతో నిరంతరంగా రేవంత్ చర్చిస్తున్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించండి

హైదరాబాద్,పెండింగ్ బిల్లులపై కాంట్రాక్టర్లు జీహెచ్ఎంసీకి మరోసారి అల్టిమేటం జారీ చేశారు. ఈ నెల 18వ తేదీలోపు బకాయి బిల్లులన్నీ చెల్లించని పక్షంలో పనులు నిలిపివేయాలని నిర్ణయించారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. బల్దియా కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. వర్షాకాలం పనులు ఎవరూ చేయవద్దని, బిడ్‌లూ దాఖలు చేయొద్దని సూచించారు. ఇందుకు కాంట్రాక్టర్లు అందరూ అంగీకరించారన్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని నెల క్రితం కమిషనర్‌కు లేఖ ఇచ్చామని, గత నెల 18వ తేదీ వరకు మీ చేతిలో ఉన్న అత్యవసర పనులు ఈ నెల 18వ తేదీ నాటికి పూర్తి చేయాలని అసోసియేషన్ కాంట్రాక్టర్లకు సూచించింది. తక్షణ మరమ్మతు బృందాలు (ఐఆర్‌టీ) పనులకు ఈ నెల 31వ తేదీ వరకు గడువు ఉందని, వచ్చే వర్షాకాలం పనులకు ఎవరూ బిడ్‌లు దాఖలు చేయవద్దని, బకాయి బిల్లుల కోసం పోరాడుతోన్న సంఘానికి సహకరించాలని కోరారు. ఈ నెల 18వ తేదీ నుంచి స్వచ్ఛందంగా కాంట్రాక్టర్లు పనులు నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోన్న జీహెచ్ఎంసీ గత రెండు, మూడేళ్లుగా కాంట్రాక్టర్ల బిల్లులు పెండింగ్‌లో పెడుతోంది. రహదారుల నిర్మాణం, మరమ్మతు, నాలాల రిటైనింగ్ వాల్ నిర్మాణం, పూడికతీత తదితర పనులకు సంబంధించి దాదాపు రూ.1350 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని కాంట్రాక్టర్ల సంఘం ప్రతినిధులు తెలిపారు. వేతనాలు, అప్పులకు వాయిదాల చెల్లింపునకు ఇబ్బంది పడుతోన్న బల్దియా కాంట్రాక్టర్ల బకాయిలను దీర్ఘకాలంగా పెండింగ్‌లో పెట్టింది. ఆర్థిక సంవత్సరం ముగిసిన మార్చిలో, ఎర్లీ బర్డ్‌తో ఏప్రిల్‌లో సంస్థకు రూ.1000 కోట్లకుపైగా ఆదాయం వచ్చింది. అయినా బకాయిలు చెల్లించడం లేదని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. గతేడాది మార్చి నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, చేసిన అప్పులకు అధిక వడ్డీలు చెల్లించలేక ఆర్థికంగా చితికిపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పనులు నిలిపివేయాలనే నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

## ఇంతటి దౌర్భాగ్య ప్రభుత్వాన్ని చూడలేదు

నెల్లూరు,తన రాజకీయ జీవితంలో వైసీపీ లాంటి ప్రభుత్వాన్ని చూడలేదని తెలుగుదేశం పార్టీ నేత సోమిరెడ్డి చంద్రమోమన్ రెడ్డి పేర్కొన్నారు. వైకాపా నేతల దాడులను ప్రస్తావిస్తూ.. జగన్ లాంటి నాయకుడు ఉంటే ఇలాంటి పరిస్థితి అలాగే ఉంటుందని వ్యాఖ్యానించారు. రాబోయో సార్వత్రిక ఎన్నికలను పార్టీ కార్యకర్తలు సవాల్ గా తీసుకోవాలని పేర్కొన్నారు. జగన్ లాంటి నాయకుడు ఉంటే అలాంటి నేతలనే ప్రోత్సహిస్తారని అన్నారు. తెదేపా కథ ముగిసినట్టేనని జగన్ ఏదేదో మాట్లాడారు. ఆ పార్టీనే చావుదెబ్బ తింది.

# జూన్‌లో హనుమత్ జయంతి ఉత్సవాలు

తిరుమల,హనుమత్ జయంతి సందర్భంగా ఆకాశగంగ వద్ద ఉన్న శ్రీ బాలాంజనేయ స్వామివారికి విశేష అభిషేక, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని తిరుమల అధికారులు అన్నారు. హనుమంతుని జన్మ విశేషాలు, ఇతర అంశాలను ఆధ్యాత్మికపరంగానే కాకుండా వైజ్ఞానిక కోణంలో కూడా ప్రముఖ పండితులతో ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తిరుమలలోని అంజనాద్రి, ఆకాశగంగ, నాదనీరాజనం వేదికలపై అన్నమాచార్య, దాససాహిత్య, హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులతో ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు.తిరుమలలోని ఆకాశగంగ వద్ద శ్రీ బాలాంజనేయస్వామివారి ఆలయంలో జూన్ 1 నుండి 5 వరకు ఐదు రోజుల పాటు హనుమత్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు టిటిడి విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. జన్మ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జూన్ 1న శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీ బేడి ఆంజనేయస్వామి వారికి విశేషంగా తిరుమంజనం కార్యక్రమం నివహించనున్నారు. 7వ మైలు వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి వారికి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామాన్నారు టిటిడి ఇఓ ధర్మారెడ్డి.హనుమత్ జయంతి సందర్భంగా ఆకాశగంగ వద్ద ఉన్న శ్రీ బాలాంజనేయ స్వామివారికి విశేష అభిషేక, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామాన్నారు. హనుమంతుని జన్మ విశేషాలు, ఇతర అంశాలను ఆధ్యాత్మికపరంగానే కాకుండా వైజ్ఞానిక కోణంలో కూడా ప్రముఖ పండితులతో ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తిరుమలలోని అంజనాద్రి, ఆకాశగంగ, నాదనీరాజనం వేదికలపై అన్నమాచార్య, దాససాహిత్య, హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులతో ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో జూన్ 2న ఉదయం సూర్యోదయంతో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం ప్రారంభమవుతుందన్నారు. సుందరకాండలోని మొత్తం 2,872 శ్లోకాలను వేద పండితులు పారాయణం చేస్తారని ధర్మారెడ్డి తెలిపారు.

# ఎన్నికలు ముగిసాక మెట్రో విస్తరణపై డిపిఆర్

హైదరాబాద్,లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మెట్రో రెండో దశ సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రారంభమైన 2017 నవంబర్ 28 నుంచి ఈనెల 2 వరకు 54 కోట్ల మంది ప్రయాణించారని, తద్వారా వివిధ వాహనాల్లో 14.05 కోట్ల లీటర్ల పెట్రోల్, డీజిల్‌ను ఆదా చేశామని చెప్పారు. గత ఫిబ్రవరి 2 వరకు 50 కోట్ల మంది ప్రయాణికుల మైలురాయి చేరిన సందర్భాన్ని పురస్కరించుకుని అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ఉత్సవాలు నిర్వహించారు. తరచుగా మెట్రోలో ప్రయాణించే వారికి ప్రోత్సాహకాలు అందించేందుకు ఆ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన 'గ్రీన్ మైల్ రాయల్టీ క్లబ్'ను ఎన్వీఎస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రైవేట్–పబ్లిక్ భాగస్వామ్యంతో నడిచే ఏకైక మెట్రో రైలు హైదరాబాద్‌లో మాత్రమే ఉందన్నారు. హైదరాబాద్‌లో అన్ని ప్రాంతాలను కలుపుతూ మెట్రోను నడపాలని సీఎం సూచించారని, ఆ మేరకు మెట్రోను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

# నంబర్ టూగా పవన్..

అమరావతి,జనసేన అధినేత కూటమిలో నంబర్ టూ గా అవతరించారా అంటే చంద్రబాబు ఇస్తున్న ప్రాధాన్యతను బట్టి చూస్తే అదే నిజం అనిపిస్తోంది. బాబు ప్రతీ విషయంలోనూ పవన్ ని రిఫరెన్స్ గా తెస్తున్నారు. ఆయనతో నేను అంటున్నారు. మేమిద్దరం మీ కోసం అని అంటున్నారు. మేము త్యాగాలు చేశామని అది ప్రజల కోసమని అంటున్నారు. పవన్ రియల్ హీరో అని కీర్తిస్తున్నారు.ఇవన్నీ చూసినపుడు కచ్చితంగా ఎవరికైనా ఒక్కటే అనిపిస్తుంది కూటమిలో బాబు తరువాత పవనే అని. పవన్ తోనే ఎన్నికల ప్రచారాలూ ఎన్నికల మ్యానిఫెస్టో ఆవిష్కరణలు పవన్ తోనే కలసి రాజకీయ వ్యూహాల రూపకల్పనలు ఇవన్నీ చూస్తూంటే 2014 కంటే కూడా 2024లో పవన్ ప్రాధాన్యత టీడీపీలో పెరిగింది అని అంటున్నారు.పవన్ కి ఇచ్చినవి 21 సీట్లు మాత్రమే. 144 సీట్లలో టీడీపీ పోటీ చేస్తోంది. ఇక 10 అసెంబ్లీ సీట్లలో పోటీ చేస్తున్న బీజేపీ నుంచి కూటమి ప్రచారంలో ఎవరూ పాల్గొనడం లేదు. ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ దగ్గుబాటి పురంధేశ్వరి రాజమండ్రి ఎన్నికల ప్రచారంలో పూర్తిగా నిమగ్నమయిపోయారు. ఆమె తన గెలుపు కోసం కష్టపడుతున్నారు. ఇక బీజేపీకి చెందిన ఇతర కీలక నేతలు కూడా బాబు పవన్ లతో కలసి ఎన్నికల ప్రచారంలో పాలుపంచుకోవడం లేదు. దాంతో బాబు తరువాత పవన్ అన్నది రూఢీ అవుతోంది.అన్నీ అనుకూలించి రేపటి రోజున కూటమి అధికారంలోకి వస్తే చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారు. అందులో రెండవ మాటకు తావే లేదు. మరి బాబు సీఎం అయితే పవన్ ఏమి అవుతారు అన్నదే జనసైనికులతో పాటు అందరినీ దొలిచేస్తున్న ప్రశ్న. చంద్రబాబు ఈ ఎన్నికల గండం నుంచి గట్టెక్కేందుకు పవన్ ని పట్టుకుని మునగ చెట్టు ఎక్కిస్తూ తెగ పొగుడుతున్నారు కానీ ఆయన తీరా గెలిచేశాక అదే విధంగా పవన్ తో మెలుగుతారా అంటే కచ్చితంగా చెప్పలేమనే అంటున్న వారు ఉన్నారు.పవన్ కి న్యాయంగా చూస్తే హోం శాఖ వంటి కీలకమైన పదవి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ రోజు కూటమిలో నంబర్ టూగా చూపిస్తున్న పవన్ ని రేపు ప్రభుత్వంలోనూ నంబర్ టూ చేయాలి. కానీ చంద్రబాబు నంబర్ టూ అంటేనే చికాకు పడతారు అన్నది ఆయన సుదీర్ఘమైన రాజకీయ ప్రస్థానం చూస్తే అర్థం అవుతుంది. ఆనాడు ఎన్టీఆర్ ని గద్దె దించే సమయంలో తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు ఎనలేని ప్రాధాన్యతను బాబు ఇచ్చారు. తన పక్కనే కూర్చోబెట్టుకున్నారు.అన్నీ ఆయనకు చెప్పే చేసేవారు ఆయనతోనే మంతనాలు జరిపేవారు. దీంతో పొంగిపోయిన తోడల్లుడికి ఉప ముఖ్యమంత్రి ప్రామిస్ కూడా బాబు చేశారు. తీరా చూస్తే ప్రభుత్వంలో రెండవ అధికార కేంద్రం ఉండరాదని అది క్షేమకరం కాదని చెప్పి తోడల్లుడికి కనీసం మంత్రి పదవి కూడా ఇవ్వలేదు అని చెబుతారు. ఇపుడు చూస్తే పవన్ కళ్యాణ్ కి కూటమిలో ప్రాధాన్యత దక్కుతోంది అంటే అది ఎన్నికల సమయం కాబట్టి అంటున్నారు.ఆయన వెనక బలమైన సామాజిక వర్గం ఉంది. అభిమానులు ఉన్నారు. దాంతో పవన్ ని వెంట తిప్పుకుంటున్నారని తీరా అధికారం చేతిలో పడగనే బాబు పవన్ ని ఉప ముఖ్యమంత్రిగా హెూ మంత్రిగా చేసి పక్కలో బల్లెం మాదిరిగా చేసుకుంటారా అన్న చర్చ అయితే సాగుతోంది. కాపు నేత మాజీ మంత్రి చేగొండి హరిరామజోగయ్య అయితే పవన్ ని నంబర్ టూ గా చేయమని అది ఎన్నికల సభలలోనే ప్రకటించమని ఒక లేఖ రాశారు. దానికి పవన్ బాబు ఇద్దరి నుంచి రెస్పాన్స్ లేదు.పవన్ వరకూ అయితే ఆయన తొలి లక్ష్యం జగన్ గద్దె దిగి మాజీ సీఎం కావడం. అందువల్ల ఆయన ప్రస్తుతం వేరే వాటి మీద ఆలోచించడం లేదు. ఒక విధంగా చెప్పాలంటే ఆయన బేషరతుగానే కూటమికి మద్దతు ఇస్తున్నారు. ప్రజల కోసం తాము ఇద్దరము తగ్గామని బాబు చెబుతున్నారు కానీ అసలైన తగ్గడం పవన్ మాత్రమే చేశారు అన్నది రాజకీయం

# కాషాయ లక్ష్యానికి తెలుగోడి గండి..

హైదరాబాద్,అబ్‌కీ బార్ చార్ సౌ పార్.. ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్.. ఈ నినాదాలతో బీజేపీ 400 ఎంపీ సీట్లు లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. బీజేపీ ఆశలకు అనూహ్యంగా తెలుగోడి రూపంలో దెబ్బపడిందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. కమలనాథల కలవరమే దీనికి నిదర్శమని చెబుతున్నారు. బీజేపీ అడుగుతున్న 400 సీట్ల నినాదం వెనుక ఆరెస్సెస్ ఆలోచన అయిన రిజర్వేషన్ల రద్దు.. రాజ్యాంగాన్ని మార్చే కుట్ర దాగి ఉన్నాయిన రేవంత్‌రెడ్డి బాంబు పేల్చినంత పనిచేశారు. దానికి తోడు అమిత్ షా రిజర్వేషన్ల రద్దుపై చేసిన వ్యాఖ్యల నకలీదిగా చెబుతున్న ఫేక్ వీడియో ఒకటి బయటకు వచ్చింది. సార్వత్రిక ఎన్నికల పర్వంలో దావాగ్నిలా దేశమంతా పాకింది. కమలనాథులను ఆత్మరక్షణలో పడేసే స్థాయికి తీసుకెళ్లింది. రేవంత్ ప్రచారం ధాటికి అధికార బీజేపీ రాముడి హవా కూడా తెరమరుగైందంటే అతిశయోక్తికాదంటున్నారు విశ్లేషకులు. విపక్షాలు ఇండియా కూటమిగా ఏర్పడినా.. మొదట్లో అది బీజేపీకి గట్టి పోటీనైనా ఇస్తుందా? లేదా? అనే సందేహాలు చాలామందిలో ఉండేవి. కానీ.. ఇప్పుడు ఏకంగా హంగ్ వాతావరణం సృష్టించి, గద్దె నెక్కే అవకాశాలకు దగ్గరైందంటే.. అది రేవంత్‌రెడ్డి ఆరంభించిన 400 సీట్లు బీజేపీకి ఎందుకన్న ప్రచారాస్త్రం పుణ్యమేనంటున్నారు.

400 సీట్ల రహస్యం విప్పిచెప్పిన రేవంత్

ఎన్డీయే దూకుడు మీద సాగుతున్న ఎన్‌డీఏ కూటమికి దీటుగా దేశవ్యాప్తంగా ప్రజలను ఆకట్టుకునే ఒక గట్టి నినాదం కరువైపోయిందనుకున్న పరిస్థితిలో రేవంత్ మాట తూటాలా పేలింది. సొంత మ్యానిఫెస్టోలే ఆపన్నహస్తాలుగా భావిస్తున్న కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీలకు బాహుబలి నినాదాన్ని అందించారు రేవంత్‌రెడ్డి. బీజేపీ వేలితో బీజేపీ కన్ను పొడిచినట్లుగా ఆ పార్టీ 400 సీట్ల నినాదం వెనుక ఉన్న భారీ రహస్యాన్ని వారిపైకే తిప్పికొట్టారని పరిశీలకులు అంటున్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, రిజర్వేషన్ల రద్దు.. రాజ్యాంగం మార్పు అంశాలపై మైనార్టీలలో ఆలోచన రేకెత్తించడంలో రేవంత్‌రెడ్డి ప్రచార వ్యూహం కాంగ్రెస్‌కు బ్రహ్మాస్త్రంగా మారిందని చెబుతున్నారు. ఇప్పటికే కుల గణన ఒక కీలక అంశంగా ఉండగా.. రేవంత్ అందించిన ప్రచారాస్త్రాన్ని రాహుల్‌గాంధీ సహా ఆ పార్టీ నేతలు, ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలు ఎన్నికల ప్రచారంలో, సోషల్ మీడియాలో మోగిస్తున్నాయి.

పెను సవాల్‌గా రిజర్వేషన్లు

అయోధ్యలో రామమందిరంలో బాల రాముడు ఓట్లు కురిపిస్తాడని ఆశతో ఉన్న బీజేపీకి ఇప్పుడు రిజర్వేషన్ల రద్దు.. రాజ్యాంగం మార్పు ప్రచారాన్ని ఎదుర్కోవడం పెను సవాల్‌గా తయారైందని పరిశీలకులు అంటున్నారు. బీజేపీకి 400 సీట్లు ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేస్తారన్న ప్రచారంతో ఎదురవుతున్న నష్టాన్ని సకాలంలో గుర్తించి మేల్కొన్న బీజేపీ, సంఘ్ పరివార్ అంతే వేగంగా నష్ట నివారణ చర్యలకు ఉపక్రమించాయి. తాను మతపరమైన ముస్లిం రిజర్వేషన్లపై చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి ఫేక్ వీడియో సృష్టించి వైరల్ చేసి ప్రజల మధ్య వర్గ వైషమ్యాలు, భయాలు రెచ్చగొట్టారంటూ హోంశాఖ మంత్రి అమిత్ షా ఢిల్లీలో కేసు వేశారు. ఢిల్లీ పోలీసులు హుటాహుటిన తెలంగాణ పీసీసీ చీఫ్, సీఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్‌కు నోటీసులు జారీ చేసి, విచారణకు రావాలంటూ హుకుం జారీ చేశారు.

సుదీర్ఘ వివరణలు ఇచ్చుకున్న నేతలు

రేవంత్ ప్రచారంతో ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, జేపీ నడ్డాలతో పాటు ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ వరుసగా తెలంగాణ పర్యటనలు పెట్టుకుని రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని ఖండించుకుంటూ సుదీర్ఘ వివరణలు ఇచ్చుకోవాల్సి వచ్చింది. ప్రధాని మోదీ అయితే తన ప్రాణమున్నంత వరకు రాజ్యాంగం, రిజర్వేషన్లు కొనసాగుతాయని గట్టిగా నమ్మబలకాల్సి వచ్చిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తంగా బీజేపీ 400 సీట్ల నినాదం రేవంత్ కొట్టిన దెబ్బకు బీజేపీకే బూమర్యాంగ్ అవుతున్నదని అంటున్నారు.

మతపరమైన రిజర్వేషన్ల వ్యాఖ్యలతోనే లొల్లి

కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు కూడా రిజర్వేషన్లు ఇవ్వాలని అంటున్నది. అయితే..



ముస్లింలకు ఇచ్చే రిజర్వేషన్లను ఓబీసీల కోటా నుంచి కత్తిరించి.. ఇస్తారని బీజేపీ ఆరోపిస్తున్నది. ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని అడ్డుకుని తీరుతామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. రాజస్థాన్‌లోని టోంక్–సవాయి మాధోపూర్ లోక్‌సభ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్‌ను 'లాక్కొని' ముస్లింలకు ఇస్తుందని ప్రధాని మోదీ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో ముస్లింలకు అమలవుతోన్న రిజర్వేషన్లను ఆయన దీనికి ఉదాహరణగా చూపారు. కాంగ్రెస్ సమర్థిస్తున్న ముస్లింలకు రిజర్వేషన్లు .. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఉందని విమర్శించారు. అదే ధోరణిలో సార్వత్రిక ఎన్నికల్లో వివిధ రాష్ట్రాల్లో బీజేపీ జాతీయ నేతలు తమ పార్టీ పాలసీని ప్రచారం చేస్తున్నారు. అయితే అమిత్ షా చేసిన వ్యాఖ్యలను మార్ఫింగ్, ఎడిట్ చేసి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లుగా వీడియో వైరలైంది. ఈ తరహా దుశ్చర్యకు ఎవరు పాల్పడ్డారన్నది పక్కన పెడితే ఈ ప్రచారం మాత్రం పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ 400 సీట్ల లక్ష్యానికి గండి కొట్టడంతో పాటు సంపూర్ణ మెజార్టీ సాధనకు బ్రేక్‌లేసేదిగా తయారైందని విశ్లేషకులు చెబుతున్నారు.మోదీ, షా ద్వయం ప్రారంభించిన మతపరమైన రిజర్వేషన్ల వ్యవహారాన్ని కాంగ్రెస్ అటుఇటుగా మార్చి బీజేపీ 400 సీట్ల నినాదంతో రిజర్వేషన్ల రద్దు, రాజ్యాంగం మార్పును ముడిపెట్టి ఆ పార్టీపైనే ప్రయోగించడంలో రాజకీయంగా విజయవంతమైందని అంటున్నారు. ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్ శామ్ పిట్రోడా చేసిన వారసత్వ ఆస్తిపన్ను వ్యాఖ్యల ఆధారంగా కాంగ్రెస్ వారసత్వ పన్ను విధించబోతున్నదంటూ మోదీ పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. మెజార్టీల సంపదను లాక్కుని మైనార్టీలకు పంచుతారని, మహిళల మంగళసూత్రాలు కూడా లాగేసుకుంటారంటూ ఆ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోపై దాడి చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న దాడి.. దానికి దీటుగా ఉన్నదని అంటున్నారు.నిజానికి కర్ణాటకలో ఓబీసీ కోటాలో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని, ఏపీ, తెలంగాణలో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ల విధానాన్ని బీజేపీ వ్యతిరేకిస్తున్నది. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని వాదిస్తున్నది. కాంగ్రెస్ మాత్రం రాజ్యాంగంలోని 15,16(4) ఆర్టికల్ కింద ముస్లిం రిజర్వేషన్లను సమర్థిస్తున్నది. సచార్ కమిటీ సిఫార్సులను ప్రామాణికంగా తీసుకోవాలని చెబుతున్నది. 2009లో జాతీయ స్థాయిలో దేశమంతా ముస్లిం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది కానీ అమలు చేయలేదు. 2011లో దేశవ్యాప్తంగా ముస్లింలకు 6 శాతం రిజర్వేషన్లు ఓబీసీ కింద ఇవ్వాలనుకుంది. తరువాత దాన్ని 4.5 శాతానికి తగ్గించారు. కానీ అమలు చేయలేదు. అదే సమయంలో రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని, క్రిమిలేయర్ పాటించాలన్న వాదన.. సుప్రీం ఆదేశాలు ఉండనే ఉన్నాయి. ఇప్పటికే ఓబీసీ కోటా వివిధ రాష్ట్రాల్లో వేర్వేరుగా ఉన్నది. కర్ణాటకలో ముస్లింలు ఓబీసీ కోటాలో 4% ఉప–కోటాను కలిగి ఉన్నారు. దీనిని బసవరాజ్ బొమ్మై ప్రభుత్వం 2023లో వొక్కలిగలు, లింగాయత్‌ల మధ్య పునఃపంపిణీ చేసింది. కానీ.. సుప్రీంకోర్టు దీనిపై స్టే విధించింది. కేరళలో ఓబీసీ కోటాలో 8% ముస్లిం కోటా ఉంది. తమిళనాడు, బీహార్‌లలో సైతం ముస్లిం రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి.

# ఆశనే మనిషిని ముందుకు నడిపిస్తుంది!

తిరుమల, రేపటి రోజున సంతోషం పొంచి ఉందన్న ఆశతో జీవించాలి. అదే జీవన రహస్యం. అర్ధరాత్రి వేళ... భయానకంగా ఉరుముతూ మెరుస్తూ ఉంది. వాతావరణం. గాలీ, వాన! అప్పుడప్పుడూ మెరిసే వెలుగులో మాత్రమే పరిసరాలు కనిపిస్తున్నాయి. ఎక్కడో పిడుగు పడింది. క్షేమంగా క్షణం గడిస్తే చాలు, అన్నట్లుంది వాతావరణం.బిక్కుబిక్కుమంటూ ఓ పాకలో తల దాచుకున్నాడో ఒంటరి యాత్రికుడు. అయినా అతడి మస్తిష్కం వట్టిపోలేదు. ఆశాకిరణాలతో ప్రకాశమానంగా ఉంది. ఎందుకంటే ప్రస్తుత వాతావరణంభీతిగొల్పుతున్నప్పటికీ... అది శాశ్వతం కాదు! కాసేపట్లో గాలివాన వెలుస్తుంది. ఇంకా కొన్ని ఘడియల్లో అలముకున్న కారుచీకటి సైతం వీడిపోతుంది. భానూదయం అవుతుంది. ప్రపంచం తేటపడుతుంది. దైనందిన వ్యాపకాలు ఊపందుకుంటాయి. అదే ప్రపంచ, జీవిత పోకడ! అదే ఆ యాత్రికుడికి తెలిసిన జీవన రహస్యం! అందుకే భవిష్యత్‌పై ఆశతో ఏకాగ్రతతో ఏదైనా పనిచేయాలి. ముందుగా దానిపై ఇష్టం పెంచుకోవాలి. దృఢమైన సంకల్పంతో మనిషి ఎప్పుడైతే సర్వశక్తుల్ని ఒక పనిమీద కేంద్రీకరిస్తాడో దాన్ని అప్పుడే అతడు విజయవంతంగా పూర్తి చేయగలుగుతాడు. ఏకాగ్రతకు ఎనలేని ప్రాధాన్యం ఉంది. భక్తుడు ఎప్పుడైతే భగవంతుడి పట్ల ప్రేమను పెంచుకుంటాడో అప్పుడు అతడి మనసు భగవంతుడి గురించి ఆలోచించడం ప్రారంభిస్తుంది. ఎందుకంటే, మనం దేన్ని ప్రేమిస్తామో సహజంగా దానిమీదే మనసును ఏకాగ్రం చేస్తాం. మనసు దేనిపై ఏకాగ్రమవుతుందో దాని లక్షణాలే పుణికిపుచ్చుకొంటాం. భగవంతుడిపై మనసును ఏకాగ్రం చేసినప్పుడు భగవంతుడి లక్షణాలే జీర్ణించుకుంటాం. భగవద్గీత వాటినే దైవీ సంపద అని పేర్కొంది.

మంగళసూత్రం విలువ తెలుసా

# ప్రధాని మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ దానం

హైదరాబాద్, ఆడవారు పవిత్రంగా భావించే మంగళసూత్రం విలువ ప్రధాని మోదీకి ఏమి తెలుస్తుందని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలు మంగళసూత్రాలు అమ్ముకోవాలని ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. శనివారం బంజారాహిల్స్ లోని లేక్ వ్యూ బంజారాలో నిర్వహించిన ఖైరతాబాద్ డివిజన్ కార్యకర్తల సమ్మేళనా నికి దానం నాగేందర్‌తో పాటు కార్పొరేటర్ పి.విజయారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. అబ్ కి బార్ 400 అని ప్రధాని మోదీ పిలుపునిస్తున్నారని, ఇలా సీట్లు వస్తే చైనా, రష్యా అధ్యక్షుల మాదిరి రాబోయే 20సంవత్సరాలు తానే ప్రధాన మంత్రిగా ఉండాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. కానీ ప్రజలు ఈ విష యం పసిగట్టి బీజేపీకి కాకుండా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిస్తున్నారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు చేయూతనందించేందుకు రిజర్వేషన్‌లు ఏర్పాటు చేస్తే వాటిని ఎత్తేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తి సికింద్రాబాద్ పార్లమెంట్‌కు ఏం చేయలేదని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఇలాంటి వారికి బుద్ధి చెప్పేందుకే సీఎం రేవంత్‌రెడ్డి తన లాంటి ప్రజా నాయకుడికి టికెట్ ఇచ్చారని దానం పేర్కొన్నారు. అన్ని వర్గాల సమస్యలు తెలిసిన తనకు ఓటు వేసి గెలిస్తే అభివృద్ధికి పునాదులు వేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ పి.విజయారెడ్డి మాట్లాడుతూ ఖైరతాబాద్ అంటే కాంగ్రెస్ కంచుకోట అని రాబోయే ఎన్నికల్లో అందరూ ఐక్యమత్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నారికెళ్ల నరేష్, దన్‌రాజ్‌రాథోడ్, వంశీ పాల్గొన్నారు.

# మూడోసారి మోదీ అధికారం లోకి రాగానే ముస్లిం రిజర్వేషన్ లు రద్దు చేస్తాం



నిజామాబాద్,25 ఏళ్లు ముఖ్యమంత్రి ప్రధాన మంత్రిగా పనిచేసిన నరేంద్ర మోడీ ఇలాంటి అవినీతి మచ్చలేని నేతగా దేశ ప్రజల హృదయాల్లో నిలిచారని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. వేల కోట్ల కుంభకోణాలతో అవినీతిమమైన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలా? లేక ఎలాంటి అవినీతి ఎరుగని నరేంద్ర మోడీ ప్రధాని కావాలా అంటూ అమిత్ షా ప్రశ్నించారు.దేశానికి ప్రమాదకరమైన ఉగ్రవాదాన్ని పూర్తిగా తరిమికొట్టి, ప్రపంచంలోనే మూడవ ఆర్థిక దేశంగా నిలపాలంటే మూడోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.నిజామాబాద్ నగరంలో ఆదివారం నిర్వహించిన ఇందూర్ వికాస సంకల్ప సభకు హాజరైన అమిత్ షా ప్రజలనుదేశించి ప్రసంగించారు. రామ మందిర నిర్మాణం 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ దాటవేస్తూ వచ్చింది. రామ మందిర నిర్మాణం రాహుల్ బాబా కు ఏ మాత్రం ఇష్టం లేదు. కేసులు ఎత్తివేయించి, రామ మందిర నిర్మాణ ప్రతిష్టాపన మోడీ చేయించారు. ఓటు బ్యాంకు కోసం మజిలీస్, ఓవైసీ అంటే రాహుల్ బాబాకు భయం పట్టుకుందని అమిత్ షా అన్నారు. రామ మందిర ప్రారంభోత్సవానికి రావాలని రాహుల్ బాబాకు, ఖర్గే లకు ఆహ్వానాలు పంపిన రాలేదు. ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ రామ మందిర నిర్మాణానికి రాలేదని అమిత్ షా ఎద్దేవా చేశారు. బిజెపి ఓటు బ్యాంకు కోసం ఏనాడు భయపడదు. అయోధ్య, కాశి మందిరాలను నిర్మించాం. మధురలో కృష్ణ మందిరాన్ని నిర్మించబోతున్నాం. దేశంలో ఉగ్రవాదులను దాదాపుగా ముట్టించాం. నేరుగా పాకిస్తాన్ గడ్డపైకి వెళ్లి సర్జికల్ స్ట్రైక్ నిర్వహించి ఉగ్రవాదుల అంతు తేల్చిన ఘనత మోడీదేనన్నారు.బీహార్, తెలంగాణ, జార?ండ్, ఆంధ్ర ప్రదేశ్,మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో నక్సలైట్లను పూర్తిగా ఏరివేశాం. మిగిలిన చత్తీస్ ఘడ్ లో మూడోసారి అధికారంలోకి రాగానే నక్సలైట్లను పూర్తిగా ఏరి వేస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు.

తెలంగాణలో కాశ్మీర్ కోసం ప్రాణమిచ్చే బిడ్డలు

కాశ్మీర్ తో తెలంగాణ రాజస్థాన్ రాష్ట్రాలకు వచ్చేది ఏముందని ఖర్గే గే మాట్లాడుతున్నాడు. తెలంగాణలో కాశ్మీర్ కోసం ప్రాణమిచ్చే బిడ్డలు ఎందరో ఉన్నారు. 370 ఆర్టికల్ ను కాంగ్రెస్ పార్టీ కొనసాగించింది. మోడీ 370 ఆర్టికల్ ను ఎత్తివేసి కాశ్మీర్ లో జాతీయ జెండాను రేపరెపలాడించారు. 370 ఆర్టికల్ ఎత్తేస్తే కాశ్మీర్లో రక్తం ఏరులై పాడుతుందని రాహుల్ అన్నాడు. కానీ ఒక్క రాయిని కూడా కదపలేకపోయారని అమిత్ షా అన్నారు.370 ఆర్టికల్ మళ్లీ తెస్తానని రాహుల్ కలలు కనొద్దని అమిత్ షా హితవు పలికారు. దేశంలో కాశ్మీర్ అంతర్భాగం కాదని ప్రశ్నించారు. అక్కడ భారత రాజ్యాంగం అమలు జరగకూడదా అంటూ ప్రశ్నించారు. త్రిబుల్ తలాక్ ఎత్తేసి ముస్లిం మహిళలకు స్వేచ్ఛను మోడీ ఇచ్చారు 100చోట్లపై పిఎఫ్ స్థావరాలపై దాడులు చేశామని అమిత్ షా స్పష్టం చేశారు. మోడీ అధికారం చేపట్టిన తర్వాత ఉగ్రవాదులు తోక ముడిచారని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ఆర్ ఆర్ అమలు

తెలంగాణ రాష్ట్రంలో ఆర్‌ఆర్ టాక్స్ అమలవుతోంది. రాహుల్, రేవంత్ టాక్స్ తో నిత్యం కోట్ల రూపాయలు వసూలు చేసి ఢిల్లీకి పంపుతున్నారని అమిత్ షా ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అవినీతిపరులతో నిండుగా పోయింది. రామ మందిర నిర్మాణాన్ని కాంగ్రెస్ అడ్డుకుంది. రామ మందిర నిర్మాణం రాహుల్ బాబాకు ఎంత మాత్రం ఇష్టం లేదన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టీ నాశనం చేసిందన్నారు. తెలంగాణలో పూర్తిస్థానాలు బిజెపికి ఇస్తే దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా మారుస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. తెలంగాణలో కమలం పువ్వు గుర్తుపై బటన్ నొక్కితే కరెంటు ఇటలీ వరకు వెళ్లాలని అమిత్ షా కోరారు. ఏ అంటే అసదుద్దీన్, బి అంటే బిఆర్ఎస్, సి అంటే కాంగ్రెస్ మూడు ఏబిసిలు కలిసి ముస్లిం ఓట్ల కోసం పాకులాడు తున్నాయని ఎద్దేవా చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో శ్రీరామనవమి రోజు ర్యాలీలు తీయనియరు. హైదరాబాద్ లో తెలంగాణ విమోచన దినాన్ని జరుపనివ్వరు. రామమందిర ప్రతిష్టాపనకు విరోధులు. ఇలాంటి వారికి గుణపాఠం చెప్పాలని, అబద్దాలతో మోసం చేస్తున్న వారిని ఓడించాలని అమిత్ షా పిలుపునిచ్చారు.

ముస్లీం రిజర్వేషన్లు మాత్రమే తొలగిస్తాం

రిజర్వేషన్లు తొలగింపు పై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. మోడీ మూడోసారి ప్రధానమంత్రి కాగానే ముస్లింల రిజర్వేషన్లను తొలగిస్తాం. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను ఎప్పటి మాదిరిగానే ఎలాంటి మార్పు చేర్పు లేకుండా కొనసాగిస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. పదేళ్ల అధికారంలో రిజర్వేషన్లను మోడి తొలగించారా అని ప్రశ్నించారు. పదేళ్లలో 370 ఆర్టికల్ తొలగించి కాశ్మీర్ లో స్వేచ్ఛ వాయువులు ఇచ్చారు. త్రిబుల్ తలాక్ తొలగించి ముస్లిం మహిళలకు స్వేచ్ఛనిచ్చారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా పుట్టించారు. అందుకే దేశం సుభిక్షంగా ఉండాలంటే మూడోసారి మోడీ ప్రధానమంత్రి కావలసిన అత్యావశ్యకత ఉందన్నారు.ఫోటో మార్ఫింగ్ చేసి తప్పుడు ప్రచారం చేస్తే ఢిల్లీ పోలీసులు రేవంత్ రెడ్డి వెంటపడరని అమిత్ షా అన్నారు. . తప్పులు చేస్తే ఎవరికైనా శిక్ష తప్పదని హెచ్చరించారు.

# ఏ మారుస్తారో క్లారిటీ!

న్యూఢిల్లీ,ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయంతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని తపిస్తున్నారు మోడీషాలు. పదేళ్ల తమ పాలనకు బహుమతిగా 400 ప్లస్ సీట్ల మెజార్టీని ఇవ్వాలని కోరుతున్నారు. మరోవైపు.. ఈసారి మోడీ సర్కారు ఏర్పడితే రాజ్యాంగాన్ని మార్చేస్తారని.. రిజర్వేషన్లు ఎత్తేస్తారంటూ విపక్షాలు పెద్ద ఎత్తున విరుచుకుపడుతున్నారు. మోడీ గెలుపుతో దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందన్న వాదనను పెద్ద ఎత్తున వినిపిస్తున్నారు. విపక్షాలకు తోడుగా వామపక్ష వాదులు.. మేధావుల్లోని ఒక సెక్షన్ మోడీ సర్కారుకు ఎట్టి పరిస్థితుల్లో 300 సీట్లు దాటకూడదని కోరుకుంటున్నారు. మోడీ విజయాన్ని అడ్డుకోవటం సాధ్యం కాదన్న మాటను అంతర్గత సంభాషణల్లో చెబుతూ.. కనీసం అంతంత మెజార్టీతో ఆయన దూకుడుకు ఫుల్ స్టాప్ పెట్టాలని కోరుతున్నారు.ఇలాంటి వేళ.. మోడీ సర్కారు కేంద్రంలో మూడోసారి కొలువు తీరితే ఏం జరుగుతుంది? రాజ్యాంగంలో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయి? అసలు బీజేపీ వాదన ఏమిటి? కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణల్లో నిజమెంత? రాజ్యాంగాన్ని రద్దు చేస్తారన్న మాటలో నిజం ఉందా? లాంటి ప్రశ్నలకు సమాధానాలు చెప్పేశారు బీజేపీ ప్రధాన కార్యదర్శి దుశ్యంత్ కుమార్ గౌతమ్. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కీలక అంశాల మీద ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు.

ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యల్ని యథాతథంగా చూస్తే..

- రాజ్యాంగ పీఠికలో లౌకిక పదాన్ని చేర్చటం ద్వారా రాజ్యాంగంపై కాంగ్రెస్ పార్టీ దాడికి పాల్పడింది. మేం కేంద్రంలో అధికారంలోకి వస్తే పీఠిక పూర్వ రూపాన్ని పునరుద్ధరిస్తాం.
- దళితులు.. వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లకు కాంగ్రెస్ వ్యతిరేకం. రాజ్యాంగానికి పీఠిక ఆత్మ వంటిదని అంబేద్కర్ తరచూ చెప్పేవారు. అయినప్పటికీ కాంగ్రెస్ పాలకులు లౌకిక పదాన్ని చేర్చారు.
- పీఠికలోని లౌకిక పదాన్ని చొప్పించకూడదు. ఆ చర్య అంబేద్కర్ ఆత్మను క్షోభకు గురి చేసింది. అలీగఢ్ ముస్లిం వర్సిటీ.. జామియామిల్లియా ఇస్లామియాల్లో దళితులకు రిజర్వేషన్లు దక్కేందుకు ప్రయత్నిస్తాం.
- షెడ్యూల్ కులాలకు.. షెడ్యూల్ తెగలు..ఓబీసీలకు ఇస్తున్న రిజర్వేషన్లకు అంతం పలికేందుకు.. రాజ్యాంగంలో మార్పులు చేసేందుకు బీజేపీ 400లకు పైగా ఎంపీ స్థానాల్ని సాధించాలని లక్ష్యంగాపెట్టుకుంటుందన్న విమర్శలపై మా వివరణ ఇదే. 1961 జూన్ 27న నాటి ప్రధాని నెహ్రూ అప్పటి ముఖ్యమంత్రులకు రాసిన లేఖలో ఏ తరహా రిజర్వేషన్లను తాను ఇష్టపడనని.. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా సమ్మతం కాదని స్పష్టం చేయటాన్ని ఏమంటారు?
- జమ్మూకశ్మీర్ కు 370 ప్రత్యేక అధికరణాన్ని కల్పించటం ద్వారా అక్కడ దళితులు..బీసీలకు రిజర్వేషన్లు దక్కుండా కాంగ్రెస్ అడ్డుకుంది. ఎస్సీ.. ఎస్టీ.. ఓబీసీ రిజర్వేషన్లకు ప్రధాని మోడీ మహా రక్షకుడు.

సార్వత్రిక ఎన్నికల్లో తాము ఘన విజయాన్ని సాధిస్తే తమ ప్రభుత్వం ఏంచేస్తుందన్న అంశంపై ఫుల్ క్లారిటీ ఇచ్చేసిన ఆయన మాటలకు బలాన్ని చేకూరుస్తూ

# ఛత్తీస్‌గఢ్‌లో బిజెపికి ఎదురుగాలి



ఛత్తీస్‌గఢ్:ఛత్తీస్‌గఢ్‌లోని మొత్తం 11 నియోజకవర్గాల్లో దేశ వ్యాప్తంగా ఏప్రిల్ 26న జరిగిన రెండవ దశలో 4 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. మిగిలిన ఏడు సీట్లకు మూడో విడతలో మే 7న పోలింగ్ జరగనుంది. జాంజ్‌గీర్, బిలాస్‌పూర్, కోర్బా, రారుగఢ్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ బలంగా ఉంది. బిజెపి హిందుత్వ రాజకీయాలను, కార్పొరేటీకరణకు గిరిజనులు వ్యతిరేకిస్తున్నారు. రాజధాని రారుపుర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి వికాస్ ఉపాధ్యరుకు పోటీగా బిజెపి అభ్యర్థి బ్రిజ్‌మోహన్ అగర్వాల్ పోటీ పడుతున్నారు. ఈసారి బిజెపి సిట్టింగ్ ఎంపి సునీల్ సోనీని మార్చేసి సీనియర్ ఎంఎల్ఎ అగర్వాల్‌కు ఇచ్చింది. ఈ స్థానంలో ఏడుసార్లు బిజెపి గెలుస్తోంది. స్టీల్, ఐరన్, పరిశ్రమల కార్మికులు ఎక్కువగా ఉన్నారు. మూడు లక్షల మంది ఎస్సీలు, 1,28 లక్షల మంది ఎస్టీలు ఉన్నారు. ఇక్కడ 11.29 లక్షల పట్టణ ఓటర్లే ??కీలకం. దుర్గ్ లోక్‌సభ స్థానంలో ఒకసారి కాంగ్రెస్, మరోసారి బిజెపి గెలుస్తున్నాయి. దుర్గ్ పరిధిలోని 9 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ 8, బిజెపి ఒకటి గెలిచింది. దుర్గ్ దగ్గరలోనే బిలారు స్టీల్ ప్లాంట్ ఉంది. రాష్ట్రంలో అభివృద్ధి చెందిన నగరాల్లో దుర్గ్ ఒకటి. కాంగ్రెస్ నుంచి రాజేంద్ర సాహుకు పోటీగా బిజెపి సిట్టింగ్ ఎంపీ విజరు బఘేల్ పోటీపడుతున్నారు.ఆదివాసీ ప్రాబల్యమున్న జాంజ్‌గీర్ ఎస్సీ రిజర్వుడు సీటు. కాంగ్రెస్ నుంచి శివకుమార్ డిహియా, బిజెపి నుంచి కమలేశ్ జంగాడే తలపడుతున్నారు. గత ఎన్నికల్లో బిజెపి గెలుపొందింది. రాహుల్ ఛత్తీస్‌గఢ్‌లో జాంజ్‌గీర్ నుండి ప్రదర్శన. గిరిజనులు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. మోడీ పర్యటనలో భాగంగా ఏప్రిల్ 23న జంజ్‌గిర్-చంపాలో జరిగిన ర్యాలీలో రామనామి తెగ మతపెద్దలను (ముఖంపై రామనామం పచ్చబొట్టు వేయించుకున్నవారు) మోడీ తన పక్కనే కూర్చోబెట్టుకోవడం, అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ట ఆహ్వానాన్ని కాంగ్రెస్ తిరస్కరించడం రాముడి తల్లి ఇలాకా అయిన ఛత్తీస్‌గఢ్‌కు అగౌరవం రాజకీయ వ్యాఖ్యలు చేశారు. క్రైస్తవ మిషనరీల ముసుగులో మతమార్పిడులకు బిజెపి సిఎం స్వయంగా ఉపయోగపడుతుంది. రాయగఢ్‌లో గోండు గిరిజనుల ప్రాబల్యమెక్కువ. ఎస్టీలకు రిజర్వ్ చేయబడిన ఈ స్థానంలో కాంగ్రెస్‌కు పట్టుంది. కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపీ పుష్పాదేవికి బదులు ఆమె చెల్లి మేనకా దేవికి టిక్కెట్టు దక్కింది. మేనకా తండ్రి రాజానరేష్ చంద్రసింగ్ మధ్యప్రదేశ్ కాంగ్రెస్ సిఎంగా, మంత్రిగా పనిచేశారు. బిజెపి నుంచి రాథేశ్యాం రాఠియా పోటీ చేస్తున్నారు.

బొగ్గు కాలుష్య సమస్య

దేశంలోనే అత్యధిక బొగ్గు ఉత్పత్తి జరిగే జిల్లా కోర్బాలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. పోటీ కూడా మహిళల మధ్యే నడుస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థి జోత్స్న మహంత్‌కు పోటీగా బిజెపి అభ్యర్థి సరోజ్ పాండే పోటీ పడుతున్నారు. ఈ నియోజకవర్గంపై కాంగ్రెస్‌కు పట్టుంది. 2014 మినహా ప్రతిసారీ కాంగ్రెస్ గెలుపొందుతోంది. సరోజ్‌పాండే రాజ్యసభ సభ్యురాలు, గతంలో దుర్గ్ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. బొగ్గు గనుల నుంచి వచ్చే దుమ్ము వల్ల పర్యావరణ కాలుష్యం, గనుల కోసం భూములిచ్చిన వారికి పరిహారం, ఉద్యోగ కల్పన వంటి స్థానిక సమస్యలున్నాయి. గిరిజన హక్కులను కాలరాసి ప్రయోజనాల కోసం బిజెపి పనిచేస్తోంది. కార్పొరేట్ల పేరుతో, మైనింగ్ ప్రాజెక్టుల కోసం అరణ్యాలను కరిగించేస్తోంది. నీరు, అరణ్యం, భూముల కోసం ఆదివాసీల ఆందోళనలను రాష్ట్ర బిజెపి ప్రభుత్వం అమానుషంగా అంచనా వేస్తోంది. రెండేళ్లలో నక్సలైట్లను ఏరిపారేస్తామన్న కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ప్రకటనను రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోంది. ఏప్రిల్ 16న 29 మంది, 30న 10 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు ఎన్‌కౌంటర్ చేశాయి. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 91 మంది మావోయిస్టులు పోలీస్ కాల్పుల్లో చనిపోయారు. 123 మంది అరెస్టు కాగా, 250 మంది లొంగిపోయారు. లోక్‌సభ ఎన్నికలపై ఈ పరిణామాల ప్రభావం పడుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

చెట్ల నరికివేతపై వ్యతిరేకత

బిలాస్‌పూర్‌లో కాంగ్రెస్ నుంచి దేవేంద్ర యాదవ్‌కు పోటీగా బిజెపి అభ్యర్థి తోఖన్‌సాహు బరిలో నిలిచారు. దేవేంద్ర యాదవ్ బిలారు నగర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే ఈ టిక్కెట్ జగదీష్ కౌశిక్ తనకు కేటాయించాలని కోరుకున్న దేవేంద్రకే సీటు దక్కింది. దేవేంద్ర యాదవ్ దేశంలోనే అతి చిన్న వయస్సులో 25 ఏళ్లకే మేయరుగా ఎన్నికయ్యారు. ఈ ప్రాంతంలోనూ రాహుల్ ఉన్నారు. సర్గుజా ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి గోండ్ వర్గానికి చెందిన యువనాయకురాలు శశి సింగ్‌తో బిజెపి అభ్యర్థి చింతామణి మహారాజ్ పోటీ పడుతున్నారు. 2023లో చింతామణి కాంగ్రెస్ నుంచి బిజెపిలోకి చేరడంతో ఆయనకు ఈ సీటు దక్కింది. అదానీ గ్రూప్ బొగ్గు గనుల కోసం 2 లక్షలకు పైగా చెట్ల నరికివేత బిజెపి ప్రభుత్వం పట్ల స్థానిక ప్రజలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు.

# పాలమూరు ప్రజలు అరుణను ఆదరించేనా



మహబూబ్‌నగర్,ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి డికె అరుణ గెలుపొందితే ..జిల్లా నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించిన తొలి మహిళగా ఘనత సాధిస్తారు. ఇప్పటి వరకు మహిళలు ఎవ్వరు కూడా ఈ జిల్లా నుంచి పార్లమెంట్ గడప తొక్కలేదు. సుధీర్ఘ కాలంగా మహిళా నేతలు బరిలో ఉంటున్నా రెండు స్థానాల్లో ఒక్కసారి కూడా ఓ మహిళను పాలమూరు ప్రజలు లోక్‌సభకు పంపలేదు. మహిళలే ఎక్కువగా ఓటర్లు ఉన్నప్పటికీ మహిళా నాయకురాలిని గెలిపించుకోలేకపోతున్నారు. తాజా ఎంపీ ఎన్నికల్లో ఏదో ఒక స్థానం నుంచి మహిళా ఎంపీగా ఎన్నుకునే కల నెరవేరుస్తారా అన్నదీ ఆసక్తిగా మారింది..!మొదటి నుంచి పాలమూరు పాలిటిక్స్ కాస్త వేరుగానే ఉంటాయి. దశాబ్దాలుగా జరుగుతున్న ఎన్నికల్లో అనేక రకాల ఈక్వేషన్స్ తో అభ్యర్థులు ఎన్నికల్లో విజయం సాధిస్తూ వస్తున్నారు. ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు కోరుకున్న ఓటర్లు తాజా పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి తీర్పు ఇస్తారోనని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సుధీర్ఘ కాలంగా ఎంతో మంది మహిళ నేతలు బరిలో ఉన్న ప్రతిసారీ ఓటమే వరించింది. ఈ సారైన పాలమూరు ఓటర్లు ఆ చరిత్ర తిరగరాస్తారా అనేది ఆసక్తిగా మారింది. దీనికితోడు బిజెపి నుంచి డికె అరుణ గట్టిపోటీని ఇస్తోంది. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న దృష్ట్యా ఆమెకు జిల్లా ప్రజలతో నేరుగా సంబంధాలు ఉన్నాయి. మహబూబ్ నగర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసిన ఏకైక మహిళా డీకే అరుణ. 1996లో తొలిసారి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలో దిగి ఓటమి పాలయ్యారు. తిరిగి 2019 ఎంపీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి రెండోస్థానంలో నిలిచారు. ఇక ఇప్పుడు మూడోసారి ఆమె తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ దఫా కూడా బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచి గట్టి పోటీ ఇస్తున్నారు. ఎలాగైనా సరే ఈసారి పార్లమెంట్ లో అడుగుపెట్టాలని సర్వశక్తులు ఒడ్డుతున్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి పలువురు మహిళలు పోటీ చేసినప్పటికీ ఎవరికి విజయం వరించలేదు. 1996 నుంచి టీడీపీ అభ్యర్థిగా ఇందిరా పోటీ చేసి ఓటమి చెందారు. 2004లో బీఎస్పీ తరుపున రాణి రత్నమాల పోటీ చేసి గెలవలేదు. ఇక 2019 ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా బంగారు శృతి పోటీ చేసి మూడో స్థానానికే పరిమితమయ్యారు. ఈ దఫా పోటీ చేయాలని టికెట్ ఆశించినప్పటకీ కమలం అధిష్టానం ఇతరులకు టికెట్ కేటాయించారు. మరోవైపు నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి ఈసారి స్వతంత్ర అభ్యర్థిగా శిరీష(బర్రెలక్క), మరో ఇద్దరు మహిళలు బరిలో నిలిచారు. గత సంప్రదాయాలకు భిన్నంగా పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు ప్రజలు మార్పు కోరుకుంటారా అనేది ఆసక్తిగా మారింది.

# పోలవరానికి పదేళ్ళు చాల్లేదా అమిత్ షా సారూ !



అమరావతి,ఏపీని చూస్తే అలాగే మాట్లాడాలనిపిస్తుంది ఏమో. ఏపీ జనాలు మెత్తగా ఉంటారు అని అలుసు కాబోలు. లేదా రోడ్ల మీదకు వచ్చి నిరసనలు చేయరని ధీమా కూడా ఉంటే ఉండొచ్చు. కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పినా మోసపూరిత హామీలు ఇచ్చినా కూడా జనాలు ఓటేసి గెలిపిస్తారు అన్న ధైర్యం కూడా రాజకీయ పార్టీలకూ నేతలకూ చాలా అధికంగానే ఉంది.ప్రత్యేక హెూదాను ఏపీకి ఇస్తామని చెప్పింది బీజేపీ. అది తిరుపతి వంటి పవిత్ర క్షేత్రంలో. ఆ హామీను ఆ తరువాత తుంగలోకి తొక్కింది బీజేపీ పెద్దలే. తాజాగా ధర్మవరం మీటింగుకు వచ్చిన బీజేపీ పెద్ద అమిత్ షా తిరుపతి పవిత్రత కాపాడుతామని బోల్డ్ స్టేట్మెంట్ ఇచ్చేశారు. తిరుపతి సరే హామీ ప్రత్యేక హెూదా హామీ పవిత్రత ఏమైంది అంటే జవాబు ఉండదేమో.ఇక విభజన హామీలు పదేళ్ళు అయినా తేలలేదు. ఏపీ తెలంగాణా విడిపోయాక ఉమ్మడి ఆస్తులు లక్షల కోట్ల విలువ చేసేవి హైదరాబాద్ లోనే ఉండిపోయాయి. వాటి లెక్క ఏమిటో తేల్చరు. రెవిన్యూ లోటు భర్తీ చేస్తామని చెప్పిన హామీలు ఏమయ్యారో చెప్పరు. పోలవరం జాతీయ ప్రాజెక్ట్ అని దిగిపోతూ పోతూ యూపీఏ సర్కార్ ఆమోదించి విభజన చట్టంలో పెడితే పదేళ్ళ కాలంలో పోలవరానికి కేంద్రం ఇచ్చింది అచ్చంగా పదిహేను వేల కోట్లు.ఇక 2014లో పోలవరం పూర్తికి వేసిన అంచనాలు చూసినా ఆ మొత్తం సగానికి కూడా సరిపోదు. ఇపుడు పదేళ్ళ కాలం గిర్రున తిరిగింది. పోలవరం ప్రాజెక్ట్ కి సవరించిన అంచనాలు దాదాపుగా అరవై వేల కోట్ల రూపాయలు అని మూడేళ్ల క్రితం నివేదికలు ఇస్తే వాటిని క్యాబినెట్ లో పెట్టి ఆమోదించడానికి తీరిక లేదు.ఇపుడు ఎన్నికల వేళ జనం ముందుకు వచ్చి మరో రెండేళ్ళలో పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని అమిత్ షా చెబుతున్నారు. అది కూడా ఏపీలో ఎన్డీయే కూటమిని గెలిపిస్తేనే అని కండిషన్ ఉంది. పోనీ ఇది సమంజసమే అనుకున్నా 2014 నుంచి 2019 దాకా ఉన్నది కేంద్రంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారే కదా మరి 2014లో గద్దెనెక్కిన బీజేపీ 2016 నాటికే పోలవరం ఎందుకు పూర్తి చేయలేదు అన్న ప్రశ్నకు బదులు బీజేపీ పెద్దల వద్ద లేదు అనే అంటున్నారు.ఇంకో వైపు నుంచి చూస్తే అలా పెరిగిపోతున్న అంచనాలు వాటికి రూపాయి కూడా అదనంగా ఇచ్చేందుకు చేతులు రాని కేంద్రం వీటిని చూస్తున్నపుడు పోలవరం ఎపుడు పూర్తి అవుతుంది అన్నది సగటు ప్రజలకు కలిగే ధర్మ సందేహమే. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసే బాధ్యత కేంద్రానిది అయినపుడు రాష్ట్ర ప్రభుత్వాలను నిందించడం ఎందుకు. అసలు జాతీయ ప్రాజెక్ట్ గా ఉన్న పోలవరాన్ని రాష్ట్రం చేతిలో ఎందుకు పెట్టినట్లు. అంటే అక్కడే కేంద్రం చిత్తశుద్ధి ఏమిటో తేలిపోవడం లేదా అన్న ప్రశ్నలూ వస్తున్నాయి.పోలవరం విషయంలో ముందుగా రాష్ట్రం ఖర్చు చేయాలి. ఆ మీదట తమకు తీరిక ఓపిక మనసు ఉన్నపుడు అనేక విన్నపాలు చేసుకున్న మీదట ఎంతో కొంత రీ ఎంబర్స్ మెంట్ గా విదిలిస్తారు. ఈ మాత్రం దానికి జాతీయ ప్రాజెక్ట్ అని ఎందుకు చెప్పడం అన్న ప్రశ్నలూ ఉన్నాయి. విభజనతో ఏపీ కునారిల్లుతూంటే మళ్ళీ ప్రాజెక్ట్ ని తన ఖజానా నుంచి ఎంత మేరకు ఖర్చు చేయగలదు అన్న ఆలోచన ఎపుడైనా కేంద్రానికి వచ్చిందా అన్నది మేధావుల నుంచి వస్తున్న కీలకమైన ప్రశ్న.ఇంకో వైపు చూస్తే దశాబ్ద కాలం పోలవరం పూర్తి చేయడానికి సరిపోలేదా అన్న ప్రశ్నలూ పుట్టుకుని వస్తున్నాయి. పోలవరం సంగతి ఇలా ఉంటే అమరావతి రాజధాని విషయంలోనూ అమిత్ షా మంచి మాటలే చెప్పారు. అమరావతి రాజధానిని తాము పూర్తి చేస్తామని. మరి 2014 నుంచి 2019 దాకా ఎందుకు దాని మీద దృష్టి పెట్టలేదు అన్నది రక్కున వచ్చే ప్రశ్న. అంతే కాదు ఆనాడు శంకుస్థాపన వేళ ప్రధాని నీళ్ళు మట్టి మాత్రమే ఇచ్చారు అన్న విమర్శలకు నాడూ నేడూ కూడా బదులు లేదు కదా అన్న చర్చ వస్తోంది.అమరావతి రాజధానిని పూర్తి చేయడం అంటే టీడీపీ డిజైన్ చేసిన నవ నగరాలని నిర్మించడమా లేక తాము అనుకున్న బడ్జెట్ లో రాజధాని ఇదిగో అని నిర్మించి ఇవ్వడమా ఈ సంగతి కూడా విపులంగా జనాలకు చెబితే బాగుంటుంది అంటున్నారు. నవ నగరాల నిర్మాణం అంటే లక్షల కోట్ల వ్యవహారం. దానికి బీజేపీ ఎటూ ఓకే అంటుందని ఎవరూ అనుకోరు. పోలవరానికే నిధులు పదేళ్ళలో పదిహేను వేల కోట్లు మాత్రమే ఇచ్చిన కేంద్రం అమరావతికి లక్షల కోట్లు ఎందుకు ఇస్తుంది అన్న ప్రశ్న కూడా వస్తుంది.ఏది ఏమైనా కీలక అంశాలు ఎన్నో అమిత్ షా మిస్ చేశారు అంటున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి చెప్పలేదు, కడప స్టీల్ ప్లాంట్ ఊసు ఎత్తలేదు, ప్రత్యేక హెూదా మాటే మరచారు. కర్నూల్ లో హైకోర్టు అన్నది బీజేపీ 2019 నాటి ఎన్నికల మ్యానిఫేస్టో లో పెట్టిన విషయం. దాని గురించి. లేదు. కానీ రాయలసీమ గడ్డ మీద నిలబడి అమరావతికి జై అంటే అది కూటమికి మేలు చేస్తుందా కీడు చేస్తుందా అన్నది మరో వారంలో జరిగే ఎన్నికలే చెబుతాయని అంటున్నారు.

# హానికరంగా పదేండ్ల బీజేపీ ట్రైలర్



రంగారెడ్డి :పదేండ్ల బీజేపీ పాలన ట్రైలరే ఇట్లుంటే.. ఇక మళ్లీ గెలిస్తే సినిమా ప్రమాదకరంగా ఉంటుందని, దేశ ప్రజలకు భంగపాటు తప్పదని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. అందుకే తెలంగాణలో ఒక్క సీటు కూడా బీజేపీని గెలవనీయబోమని స్పష్టం చేశారు. తాము బలంగా ఉన్న భువనగిరి పార్లమెంటు స్థానంలో మాత్రమే పోటీ చేస్తున్నామని, ఇతర ప్రాంతాల్లో ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్‌ను బలపరుస్తున్నట్టు తెలిపారు. భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం మండలంలోని మంతన్‌గౌరెల్లిలో ప్రారంభమైన ప్రచారం.. మాల్, నల్లవెల్లి, చింతపట్ల, కొత్తపల్లి, నానక్ నగర్, నంది వనపర్తి, చిన్న తుండ్ల, ధర్మన్నగూడ గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్ షోల్లో రాఘవులు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఇబ్రహీంపట్నంలోని పాషా నరహరి స్మారక కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోనూ ఆయన మాట్లాడారు.పదేండ్ల మోడీ పాలనలో దేశంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయాలను నడిపిస్తోందన్నారు. దేశంలో బీజేపీ అధికారంలో ఉన్నంతకాలం రాజ్యాంగం ప్రమాదంలోకి నెట్టబడుతుందని చెప్పారు తెలుగు రాష్ట్రాలకు విభజన హామీలను అమలు చేయలేదని, రాష్ట్రాల హక్కులను కాలరాసిందని, నీటిపారుదల రంగానికి సహాయం చేయలేదని విమర్శించారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డును ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఉచితంగా రైతులకు ఇస్తున్న కరెంటుకు బదులు వ్యవసాయ బోర్లకు కేంద్ర ప్రభుత్వం మీటర్లను బిగించాలని విశ్వ ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం నేడు నిరుపయోగంగా మారిందన్నారు.అవినీతి చోటుచేసుకుందని సీపీఐ(ఎం) ముందు నుంచి హెచ్చరిస్తున్నా కేంద్రం పట్టించుకోలేదన్నారు. ఈ అవినీతిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి భాగస్వామ్యం ఉందని ఆరోపించారు. నిర్మాణానికి అనుమతులిచ్చిన సెంట్రల్ వాటర్ కమిషన్ ఎందుకు పర్యవేక్షణ చేయలేదని నిలదీశారు. కులగణననూ అంగీకరించట్లేదని తెలిపారు. దళితుల వర్గీకరణ చేస్తామని చెప్పి మందకృష్ణ మాదిగను మోడీ తన బుట్టలో వేసుకున్నారని చెప్పారు. 254 ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తామని మోడీ 2018లోనే చెప్పారన్నారు. పెట్టుబడిదారులకు రూ.16 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిన ప్రభుత్వం రైతాంగం పట్ల వివక్ష చూపుతోందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుంటామన్నారు. చట్టసభల్లో నిజమైన ప్రతిపక్షం అవసరమని, ఆ పాత్ర సీపీఐ(ఎం) పోషిస్తుందని చెప్పారు. మతోన్మాదం సృష్టిస్తూ, విభజన రాజకీయాలు చేస్తున్న మోడీకి ప్రస్తుతం భయం పట్టుకుందన్నారు. అందుకే బహిరంగంగా ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతున్నారన్నారు.ఇలాంటి సమయంలో తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనీయబోమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఆ ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సైతం పేదలపై నిర్బంధాలు ప్రయోగిస్తున్నదని తెలిపారు. జగిత్యాల మొదలుకొని మహబూబ్‌నగర్ వరకు నిల్వ నీడ కోసం ప్రభుత్వ భూములను ఆక్రమించి ఇండ్లు వేసుకున్న గుడిసెలపై బుల్డోజర్లు పెట్టి ధ్వంసం చేసిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై సీపీఐ(ఎం) ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై తన వాణిని, బాణిని వినిపించేందుకే భువనగిరి పార్లమెంటులో సీపీఐ(ఎం) పోటీ చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, సీఐటీయూ జాతీయ నాయకులు సాయిబాబు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, రాష్ట్ర సీనియర్ నాయకులు పి.జంగారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుబ్బాక రామచందర్, కందుకూరి జగన్, పి.అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసుందర్, సామెల్, జగదీష్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి సీహెచ్ జంగయ్య, యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, ఆయా మండలాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్ లో అంతే.. గవర్నర్ ఇలా కూడా మాట్లాడతారు



న్యూఢిల్లీ,దేశంలోని మరే రాష్ట్రంలో లేని రాజకీయమంతా పశ్చిమ బెంగాల్ లో కనిపిస్తూ ఉంటుంది. ఆ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా.. ఆ రాష్ట్రం ఒక రణరంగంగా మారుతుంది. యుద్ధ భూమిని తలపించేలా పరిణామాలు చోటు చేసుకుంటాయి. మిగిలిన ఏ రాష్ట్రంలో కనిపించని సిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటూ ఉంటాయి. తాజాగా అలాంటి పరిణామమే చోటు చేసుకుంది. రాజ్ భవన్ లో ఒక తాత్కలిక ఉద్యోగిని గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ లైంగికంగా వేధించినట్లుగా బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయటం తెలిసిందే.ఈ వ్యవహారం తీవ్ర దుమారాన్ని రేపుతోంది. ఇదిలా ఉంటే.. ఈ అంశంపై బెంగాల్ పోలీసులు సీరియస్ గా రియాక్టు అవుతున్న పరిస్థితి. ఈ ఉదంతంపై ప్రత్యేక దర్యాప్తు కోసం సిట్ ను అక్కడి పోలీసులు ఏర్పాటు చేశారు. దీంతో.. కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలాంటి వేళలోనే.. గవర్నర్ బోస్ రియాక్టు అయ్యారు. తాను వేధింపులకు గురి చేసినట్లుగా వస్తున్న ఆరోపణల్ని ఖండించిన ఆయన.. రాజ్ భవన్ సిబ్బందికి కీలక ఆదేశాలు జారీ చేశారు.మహిళపై తాను లైంగిక వేధింపులకు గురి చేశారన్న దానిపై పోలీసుల నుంచి వచ్చే ఆదేశాల్ని.. చర్యల్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేయటంతో పాటు.. అందుకు తగిన ఆదేశాలు జారీ చేయటం ఇప్పుడు మరో సంచలనంగా మారింది. తాజాగా విడుదల చేసిన ఆదేశాల్లో.. "ప్రస్తుతం కొనసాగుతున్న దర్యాప్తునకు సంబంధించి రాజ్ భవన్ సిబ్బంది. ఆఫ్ లైన్, ఆన్ లైన్ లో ఎలాంటి ప్రకటనా చేయకూడదు. వ్యక్తిగతంగా కానీ ఫోన్ ద్వారా కానీ మరే మీడియం ద్వారా కానీ దీనిపై బహిరంగంగా మాట్లాడటం నిషేధం" అంటూ గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు.. తాను జారీ చేసిన ఆదేశాలకు సంబంధించిన రూల్ పొజిషన్ ను పేర్కొనటం గమనార్హం.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 361(2), (3) ప్రకారం గవర్నర్ పై దర్యాప్తు.. విచారణ లాంటి ఏ చర్యకు ఉప క్రమించకూడదని.. రాష్ట్రపతి.. గవర్నర్ పదవిలో ఉన్నప్పుడు.. ఏ కోర్టు కూడా క్రిమినల్ చర్య తీసుకోకూడదని.. అరెస్టు ప్రక్రియను చేపట్టకూడదంటూ ఉన్న ఆదేశాల్ని చూపిస్తున్నారు. ఈ వైనం ఇప్పుడు మరో సంచలనంగా మారింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ అన్నట్లుగా ఉన్న పరిస్థితుల్లో తాజాగా గవర్నర్ విడుదల చేసిన ఆదేశాలపై బెంగాల్ ప్రభుత్వం ఏ రీతిలో రియాక్టు అవుతుందన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది.

# కాంగ్రెస్ పార్టీ ఆఫీసుపై దాడి




హైదరాబాద్: ఉత్తరప్రదేశ్‌లోని అమేథీలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడి జరిగింది. ఆదివారం అర్ధరాత్రి సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో కార్యాలయం ఆవరణలో పార్క్ చేసిన పదుల సంఖ్యలో కార్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దాడి అనంతరం దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.పార్టీ నేతల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పార్టీ కార్యాలయం ఆవరణలోని సీసీకెమెరాల ఆధారంగా దుండగులను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. దాడి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా తెలియజేసింది. ధ్వంసమైన కార్లకు సంబంధించిన వీడియోను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. ఈ దాడి బీజేపీ పనేనని ఆరోపించింది. అమేథిలో ఓటమి తప్పదన్న భయంతోనే బీజేపీ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా, అమేథి, రాయ్‌బరేలీలో నేడు ప్రియాంకగాంధీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో దాడి వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com